REGD. NO. A. 40 విడి ప్రతి 0-3-0 శుక్రవారం 4-3-60

జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామా నాయుడు

సంపుటి 32 * సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి * సంచిక 10

శ్రీ జి. సి. కొండయ్య, నన్నపనేని వెంకట్రావు, నారసింహారెడ్డిగారలుగూడా కాంగ్రెస్ ప్రవేశం?

ఆంధ్రరాష్ట్ర ప్రజాసోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ జి. సి. కొండయ్య, తెనాలి మాజీ మునిసిపల్ ఛైర్మెన్ శ్రీ నన్నపనేని వెంకట్రావు, శ్రీ రాచకొండ నారసింహారెడ్డిగారలు త్వరలో కాంగ్రెసులో చేరవచ్చునని నమ్మకంగా తెలుస్తున్నది. వీరిని చేర్పించుటకు శ్రీ పి. వి. జి. రాజు ప్రభృతులు కృషిచేస్తున్నట్లుగూడా తెలుస్తున్నది. కొండయ్యగారిని కాంగ్రెసులో చేర్చుకునే విషయంలో శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారితో బాధ్యతగల కొందరు ప్రస్తావించారని, దీనికి శ్రీ సుబ్బారెడ్డిగారు తన హర్షామోదాలను తెలియజేశారని అంటున్నారు. కొండయ్యగారు జిల్లాలోని తన అనుయాయులను సమావేశపరచి కాంగ్రెసులో చేరేవిషయంలో త్వరలో ఒక నిర్ణయం తీసుకోగలరట. రాజకీయ విజ్ఞానం, సంస్కారం, సంస్కృతి, వక్తృత్వంగల శ్రీ కొండయ్య కాంగ్రెసులో చేరడం ప్రోత్సహించదగిన విషయం,

హైదరాబాదు లేఖ

● పదిహేనవ మంత్రిత్వం చెన్నారెడ్డిగారికేనని రాజధాని కాంగ్రెస్ వర్గాలలో వదంతి
● అవినీతి ఆరోపణజేసిన పక్షంరోజులకే బొమ్మకంటికి ముఖ్యమంత్రిపార్టీ స్వాగతం!
● సంజీవరెడ్డిగారు లేనిలోటు అడుగడుగునా ద్యోతకమౌతున్న ఆంధ్ర శాసన సభ

డాక్టరు చెన్నారెడ్డి ప్రభృతులు కాంగ్రెసులో చేరారు. కాబట్టి ఇక సంజీవయ్య ప్రభుత్వంలో 15వ మంత్రిగా ఎవరు చేరుతారా అని రాష్ట్ర రాజధాని రాజకీయజ్ఞులు ఊహాగానం మారంభించారు. చెన్నారెడ్డిగారికే హెచ్చు అవకాశాలు వున్నాయని చెబుతున్నారు.

శ్రీ వెంకటరావు గారింటికి త్యాగం చేసేపోయినా ఆయనతో సమానమైన వారు త్యాగంలో బొమ్మకంటి సత్యనారాయణరావు గారు ఈ విలేఖరితో మాట్లాడుతూ తమలో ఒకరిని మంత్రివర్గంలోకి తీసుకోవాలనే పట్టును తాము పెట్టలేదని చెప్పారు. అయినా చెన్నారెడ్డిగారు మంత్రికావచ్చునని కాంగ్రెసు శాసనసభ్యులు చాలామంది చెబుతున్నారు. కర్నూలులో జరిగిన పెద్దమనుషుల ఒప్పందం ప్రకారం 15వ మంత్రిని తీసుకుంటే తెలంగాణానుంచే తీసుకోవలసి వుంటుంది. కనుక చెన్నారెడ్డిగారికే అవకాశాలు ఎక్కువ.

ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్యగారు రెండువారాల క్రితం ఖమ్మంజిల్లాలోని బొమ్మకల్లు (సత్యనారాయణరావుగారి స్వగ్రామం)లో జరిగిన రాజకీయమహాసభలో ప్రసంగిస్తూ, హరిజనుల యెడల సంబంధించి ప్రభుత్వంనుంచి తీసుకున్న లక్ష ఇరవై వేల రూపాయలకు సత్యనారాయణరావుగారు యింతవరకు లెక్క చెప్పలేదని, హరిజనులకు యెక్కువగా ఆయన కట్టించి ఇవ్వలేదనీ, యిలాంటి వారిని అన్ని పార్టీలవారు ఒక కంట కనిపెట్టి వుండాలనీ హెచ్చరించారు. ముఖ్యమంత్రి చేసిన ఈ వుపన్యాసం పత్రికలన్నింటిలోను వచ్చింది. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి కాని, సత్యనారాయణరావుగారు కాని ఖండించలేదు. అంటే ఇలాంటివారు ఏపార్టీలో వున్నా ప్రతిష్ట తీసుకొనిరారని ముఖ్యమంత్రి వుద్దేశ్యమని చదువరులు భావించవచ్చును. అయినా పక్షంరోజులైన గడవకముందే సత్యనారాయణరావుగారు కాంగ్రెసులో చేరుతానంటే వారికి ముఖ్యమంత్రిగారి సంస్థ స్వాగతం యిచ్చింది. స్వాగతం యిస్తూ ప్రదేశ కాంగ్రెసు సంఘం తీర్మానించింది. సత్యనారాయణరావుగారు కాంగ్రెసులో వుండగా వారికి ప్రభుత్వం అంతమొత్తం ఒప్పచెప్పింది. కాంగ్రెసునుంచి ఆయన వైదొలగినప్పుడు కాంగ్రెసు నాయకులు దాన్ని బయటపెట్టారు. ఇప్పుడాయన మళ్లీ కాంగ్రెసులో చేరారు కాబట్టి దాన్నిగురించి కాంగ్రెసు నాయకులు యిక మాట్లాడరు. అంటే కాంగ్రెసులో వుండగా ఎవరు ఎన్ని అవినీతికరమైన పనులు చేసినా పరవాలేదని, అవతలివారు చేస్తేనే అది దుర్మార్గం కాదని భావించవలసి వుంటుంది.

అవినీతికి సంబంధించిన ఘోరమైన ఆరోపణలు ప్రత్యర్థులైనవారిపై కాంగ్రెసు పెద్దలు చేయడం, తరువాత విస్మరించడం, అలాంటి ఆరోపణలకు గురియైనవారు మా కీభావం వహించడం, ప్రజలుకూడా ఏమీ పట్టించుకోకుండా ఉండేవైనం చూస్తూవుంటే, గాంధీగారి భారతదేశం స్వతంత్రమైనా, రాజకీయంగా ఎంతపతనం చెందిందో తెలుస్తుంది.

★

భావ తరంగాలు

డాక్టరు చెన్నారెడ్డి, శ్రీ కందుల ఓబుల రెడ్డి ప్రభృతులు తిరుగా కాంగ్రెస్‌లో ప్రవేశించారు. శ్రీ సంజీవరెడ్డి – శ్రీ సత్యనారాయణరావు రాజకీయాలలో యిది సత్యనారాయణరావు రెండోసారి విజయంగా చెప్పుకునే అవకాశం కలుగుతుంది.

ఆంధ్రలో ఇటీవల శాసనసభ కాంగ్రెస్ నాయకుల శక్తిసామర్థ్యాలు, ప్రజానురంజకత, పార్టీ సంఖ్యాబలాన్ని పెంచడంగా భావించడుతున్నది. హైకమాండు గుర్తింపుతో యిది రాజబాట – అందువల్లనే క్రొత్తగా అధికారాన్ని చేపట్టే ముఖ్యమంత్రి గాని, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాని ప్రత్యక్షంగా కాంగ్రెస్‌నుండి బయటకు పోయినవారిని తిరుగా ప్రవేశపెట్టడం తమ కర్తవ్యంగా భావించడం సాంప్రదాయమై పోయింది. అందువల్లనే నరోత్తమరెడ్డి గారు తాను అధ్యక్షుడైచేసిన మొదటి బహిరంగ ప్రకటనలో తిరుగుబాటుదార్లను ఆహ్వానించారు. శ్రీ చెన్నారెడ్డి వగైరాలపైవున్న క్రిమినల్ కేసు రాజధానిలోనూ వుపసంహరించగలవన్నారు. శ్రీ సత్యనారాయణరాజు– శ్రీ పిడతల రంగారెడ్డిగారలు యీ కృషికి అంతకుముందే సహకరించినట్లు వార్తలు వచ్చినవి. ప్రయత్నం ఎన్నిసార్లు జరిగినా సఫలం ఒకటే కాబట్టి ఆ వివాదాన్ని ఇక్కడ చర్చించలేదు. హరిజనుడు ముఖ్యమంత్రి అయినాడనే కారణంతో హరిజన శాసనసభ్యుడు కొత్తపల్లి పున్నయ్య చేరినట్లు; తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడైనాడు కాబట్టి డాక్టరు చెన్నారెడ్డి ప్రభృతి తెలంగాణా తిరుగుబాటుదారు లందరూ కాంగ్రెస్‌లో పునః విజయంచేసి వుండవచ్చు.

*

—కొంప 7 వ పేజీలో



డాక్టర్ చెన్నారెడ్డి

పార్టీమార్పుకు ప్రతిఫలంగా మంత్రిత్వం ?

రాష్ట్రశాసనసభ సమావేశం గత కొంత కాలమునుంచి జరుగుతున్నది. బ్రహ్మానందరెడ్డి గారి బడ్జెటుపై జరుగుతున్న చర్చలు కాని, ఇతర విషయాలపై సభ్యుల ప్రసంగాలు కాని ఈసారి ఎందుకో ఏదో వెలితిగా కనపడుతున్నాయి. సంజీవరెడ్డిగారు సభలో లేకపోవడం అడుగడుగునా స్పష్టంగా ద్యోతకమవుతున్నది. క్రొత్తగావచ్చిన మంత్రులలో అల్లూరి సత్యనారాయణరాజుగారేమైనా సంజీవరెడ్డిగారి లోటు తీర్చగలరేమోనంటే సంతృప్తిగా ఇప్పటివరకు కనపడని వారి ఆరోగ్యం అడ్డుతగులుతున్నట్లు కనపడుతున్నది. సంజీవయ్యగారు స్వాభావికంగా గట్టిపట్టిం

—కొంప 12 వ పేజీలో

మలబద్ధకము మిమ్ము క్రుంగదీయుచున్నదా!

ఆరోగ్య లేహ్యము

(Registered)

మీరు ప్రతిదినము రాత్రి కొలది 'ఆరోగ్యలేహ్యము' సేవించిన పొద్దుననే ఒక్కసారి సాఫీగా మలమును విసర్జింపజేయును. మలబద్ధకము, అతిరుష్టము, పాలుమాలికను పోగొట్టి శరీరమునందు వుత్సాహమును కలుగజేయును. రక్తశుద్ధి, రక్తవృద్ధిపరచుచు మెదడును దేహమును బలపరచి ఆరోగ్యముగానుంచును. కడుపునొప్పులు, కీళ్లనొప్పులు మలేరియాచలిజ్వరాలకు దివ్యౌషధం-రుచి సువాసన కలిగియుండును.

ప్రతియింట నుండదగిన సంజీవిని!

20 తులముల డబ్బీ 2-0-0 * శాంపిల్ డబ్బీ 0-6-0

అన్ని మందుల షాపులలో దొరకును.

బాబిలాన్‌ఫార్మసి, సుబేదారుపేట - నెల్లూరు

Statement about ownership and other particulars about Newspaper
THE ZAMIN RYOT
Telugu Weekly
(Form IV)
(See Rule 8)

1. *Place of Publication:*
170, Thipparajuvari Street, Nellore.
2. *Periodicity of its publication:*
Weekly (Every Friday)
3. *Printer's Name, Nationality, & Address:*
N. Sree Ramamurthy, Indian,
170, Thipparajuvari Street, Nellore.
4. *Publisher's Name, Nationality & Address:*
N. Sree Ramamurthy, Indian,
170, Thipparajuvari Street, Nellore.
5. *Editor's Name, Nationality, & Address:*
N Sree Ramamurthy, Indian,
170, Thipparajuvari Street, Nellore.
6. *Names and addresses of individuals who own the News paper.*
Zamin Ryot Trust Commitee consisting of six members.
1. Sri Marupuru Pitchi Reddy, President, Ranga Bhavan, Nellore.
2. Thoopili Parthasarathy, Secretary, Kanakamma Sadanam, Nellore.

MEMBERS

3 Sri N. Sree Ramamurthy, 170, Thipparajuvari St. Nellore.
4. Sri Gujjalapudi Venkatasubba Naidu, Punnepalli, P. O. Naidupet S. O.
5. Sri P. V. Ramana Reddy, Advocate, Tobacco Gardens, Nellore.
6. Sri Yeddula Venkata Reddy, Kundam, P O. Naidupet S. O.

I, N. Sree Ramamurthy, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Nellore 27-2-60 N. Sree Ramamurthy, Publisher

వేలం ప్రకటన

* * * *

నెల్లూరు తా|| కొమరిక గ్రామములో వెలసియున్న శ్రీ కుంభేశ్వరస్వామి వారి దేవస్థానము తా|| సదరు గ్రామము లోని "శ్రీమతి మంగళాంబిక నగర్" అను పరిదేశములోని యిండ్ల స్థలములను సదరు స్వామివారి ఆలయములో 12-3-60 తేది మధ్యాహ్నం 1 గం||కు బహిరంగవేలంలో విక్రయించబడును. వివరములు కావల్సినవారు తెలుసుకొనవచ్చును.

— దవిరెడ్డి కోదండరామరెడ్డి.
హెరిడిటరి ధర్మకర్త.
కొమరిక, 24.2.60.

జమీన్‌రైతు
శ్రీ వికారి, ఫాల్గుణ శుద్ధ సప్తమి
4-3-1960 - శుక్రవారం

కేంద్ర బడ్జెట్

ఋణగ్రస్త ద్రవ్య విధానంలో ఇండియా ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయి క్రొత్త బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈసారికూడ లోటు బడ్జెట్ల విధానాన్నే యధాప్రకారం కొనసాగించారు.

వచ్చే సంవత్సరానికి (1960–61) కేంద్ర ప్రభుత్వ ఆదాయం రు. 896 కోట్ల 45 లక్షలు. వ్యయం రు. 980 కోట్ల 35 లక్షలు. క్రొత్తబడ్జెట్‌లో ఆర్థిక మంత్రి రు. 83 కోట్ల 90 లక్షల లోటు చూపించారు. ఆదాయంలో లోటును భర్తీచేయడానికి దాదాపు 23 కోట్ల మేరకు క్రొత్తపన్నులు విధిస్తూ, తక్కిన రు. 60 కోట్ల 37 లక్షలు లోటుగానే వుంచివేయదలచారు. పెట్టుబడి ఖాతాలోని జమా ఖర్చుల్నికూడ లెక్కలోకి తీసుకున్నప్పుడు బడ్జెట్‌లోటు రు. 177 కోట్లవుతుంది. క్రొత్తపన్నుల విధింపువల్ల యిది రు. 153 కోట్లకు తగ్గుతుంది. ఆ మేరకు ఋణగ్రస్త ద్రవ్యవిధానం (అంటే నోట్లు అదనంగా అచ్చువేయించి పనిగడుపుకోవడం) ద్వారా లోటును భర్తీచేస్తారు.

ఆర్థికమంత్రి విధించదలచిన క్రొత్తపన్నులలో, వివిధవస్తువులపై సుంకాల విధింపు ద్వారా ఆదాయం రాబట్టదలచారు. మోటారుబండ్లు, డీసెల్‌ఆయిలు, డీసెల్ ఇంజనులు, ఎలక్ట్రిక్ మోటారులు - వాటి భాగాలు, ఎలక్ట్రిక్ పంకాలు, బల్బులు, బ్యాటరీలు, సైకిల్ పార్టులు, సిల్కుబట్టలు, నారబట్టలు, కట్‌పీసులు, సినిమాలకుపయోగించే ఫిల్ములు, విదేశీ మద్యాలు, కొన్నిరకాల పాదరక్షలు, తగరపు రేకులు, దుక్కయినుము వగైరా వస్తువులు పన్ను విధింపుకు గురైనవి.

ఆర్థికమంత్రి విధించదలచినవన్నీ పరోక్ష పన్నులు. మోటారుకార్లు, విదేశీ మద్యం మినహాయిస్తే మిగతా ఆరురకాల పన్నులు రైతులు, పేద,మధ్యతరగతి ప్రజలు నిత్యం వాడుకునే వస్తువులకు సంబంధించినవే. ఇందువల్ల వస్తువుల ధరలు యింకా పెరిగిపోతాయి. సామాన్యప్రజల జీవనవ్యయం పెరిగిపోతుంది. ద్రవ్యోల్బణం అధికమౌతుంది.

ప్రత్యక్షపన్నులు ధనికులు చెల్లించేవి. పరోక్షపు పన్నులు సామాన్య ప్రజలు చెల్లించేవి. గత పదేండ్లలో పరోక్షపు పన్నులు 54 కోట్లనుండి 350 కోట్లవరకు పెరిగినవి. క్రొత్తసంవత్సరంలో యిది మరింత పెరుగుతుంది. ఒకరకం పన్నులను ఎక్కువగా విధించి, ధనికులపై పన్నుల జోలికి పోకపోవడం పక్షపాతంగా భావించవలసి వస్తున్నది. ఈ పన్నుల విధానం శక్తిగలవారిపై తొలగించి, యిప్పటికే జీవనవ్యయభారంతో క్రుంగిపోతున్న వారిపై మరింత భారం మోపేదిగావుంది. దేశాభ్యుదయంకోసం అన్నివర్గాల ప్రజలు త్యాగం చేయవలసినమాట నిజమేకాని, ప్రభుత్వచర్యలవల్ల తాము అధికబాధలకు గురిచేయబడుతున్నామనే భావం సామాన్య ప్రజలలో కలుగడం ప్రమాదకరం.

ధరలను అదుపులో పెట్టకుండా ఎన్ని పన్నులువేసినా ప్రయోజనంలేదు. ఆదాయంపన్ను ఎగవేతమూలంగా రు. 230 కోట్లలో ఏ ముప్పయికోట్లు రాబట్టడానికి ప్రయత్నించినా, అసలు యీ పన్నులు వేయవలసిన అవసరమే వుండదు!

వార్తలు-వ్యాఖ్యలు

క్రుశ్చేవ్‌యాత్ర

సోవియట్ ప్రధాని నికితాక్రుశ్చేవ్, బర్మా, ఇండోనీషియాలు సందర్శించి, మరలా కలకత్తా చేరుకున్నాడు. దీనితో క్రుశ్చేవ్ ఆగ్నేయాసియాయాత్ర పూర్తయినట్టే. ఇక వారి స్వదేశాగమనంముందు దర్శించవలసింది ఒక్క ఆఫ్ఘనిస్తానమే మిగిలివుంది. క్రుశ్చేవ్ యాత్ర సాగించిన యీ నాల్గురాజ్యాలు, ప్రాచ్య – పశ్చిమరాజ్యాల ప్రచ్ఛన్న యుద్ధంలో అత్యంత ప్రాముఖ్యమైన ప్రదేశం. ఈ రాజ్యాలన్నీ, తటస్థ రాజ్యాలైవున్నవి. ప్రాచ్య, పశ్చిమకూటాలలో చేరకుండా వున్నవి. ఇటీవల చైనావైఖరి కారణంగా, దాదాపు యీ రాజ్యాలన్నింటిలో కూడ కమ్యూనిజంమీద ద్వేషం, వ్యతిరేకత పెరిగినందున, దీనిని తొలగించే ప్రధానోద్దేశ్యంతోనే క్రుశ్చేవ్‌యాత్ర సాగింది. క్రుశ్చేవ్, తన యాత్రాసందర్భంలో, నిరాయుధీకరణం – ప్రపంచశాంతి, కమ్యూనిజమూ కాపిటలిజమూలకుగల తేడా, వెనుకబడ్డదేశాల పర్యాభివృద్ధికి తమ సహాయం అనే మూడు అంశ్యాలగురించే ప్రధానంగా ప్రచారం సాగించారు. నెహ్రూ, యూనూలతోకలసి కలకత్తాలో ఒక శిఖరాగ్ర సమావేశంకూడ జరిపారు.

క్రుశ్చేవ్‌యాత్ర ప్రభావంగురించి ప్రపంచ రాజకీయ పరిశీలకులు పలురకాలుగా అభిప్రాయాలను వెలిబుచ్చుతున్నారు. కాని ఇండియా, ఆఫ్ఘనిస్తాన్లకు సంబంధించినంతవరకు గత డిసెంబరు మాసంలో అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ యాత్రవల్ల ఆ దేశాలలో కలిగిన అనుకూల వాతావరణాన్ని ఎదుర్కోవడమే క్రుశ్చేవ్ ముఖ్యోద్దేశ్యం. భారత – చైనా సరిహద్దు వివాదంలో, నెహ్రూ – చౌఎన్‌లైల సమావేశం జరగడానికికూడ క్రుశ్చేవ్ సూత్రధారి. నిరాయుధీకరణం, జర్మనీ సమస్యాపరిష్కారం విషయంలో మాస్కో వైఖరికి పై రాజ్యాల సానుకూలాన్ని క్రుశ్చేవ్ సంపాదించగలిగాడనే చెప్పవచ్చు. ఇవన్నీ తాత్కాలిక లక్ష్యాలు. వీటిలో క్రుశ్చేవ్ సఫలీకృతుడైనా, కాకపోయినా అంత ముఖ్యంకాదు.

కాని క్రుశ్చేవ్‌యాత్రకు సంబంధించి అంతిమలక్ష్యమొకటున్నది. [illegible] విప్లవకర పరిణామం [illegible]. ప్రపంచ చారిత్రికగతిని నిర్ణయించగలిగేది అగ్రరాజ్యాల నిర్ణయాలుకావని, [illegible] పొందుతున్న ఆసియా, ఆఫ్రికా, దక్షిణ అమెరికా రాజ్యాల [illegible] నిశ్చితమైన క్రుశ్చేవ్‌కు తెలుసును. ఈ పరిణామాలను, శక్తులను తమకు అనుకూలంగా మరలించుకోవడమే క్రుశ్చేవ్‌యాత్ర ముఖ్యాశయం. స్వేచ్ఛా ప్రపంచానికి, మాస్కో యిస్తున్న క్రొత్త సవాల్ కూడయిదే. దీని ప్రభావం ముమ్మురముగాని వెల్లడికాదు.

శ్రీ హరిసర్వోత్తమరావు అస్తమయం

●

ఆంధ్ర గ్రంథాలయోద్యమ పితామహుడు శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు గత 29 తేది మద్రాసులో దివంగతులైనారు. చనిపోవునప్పటికి వారి వయస్సు 77 సంవత్సరాలు.

శ్రీ హరిసర్వోత్తమరావు గ్రంథాలయోద్యమ నాయకుడేగాదు, వయోజన విద్యాప్రబోధకుడు, సంఘసేవకుడు, ఆంధ్రరాష్ట్రోద్యమ ప్రముఖుడు, పత్రికా రచయిత, గ్రంథకర్త, 1905 లోనే జైలుశిక్ష ననుభవించిన దేశభక్తుడు. ఆంధ్రదేశం ఒకవుత్తమ నాయకుని కోల్పోయింది. వారి ఆత్మకు భగవంతుడు శాంతిని ప్రసాదించుగాక! వారి కుటుంబానికి మా సానుభూతి.

చౌ ఎన్‌లై ఆమోదం

తనతో సంభాషణలు జరపడానికి ఢిల్లీకి రావలసిందిగా గతవారం చైనా ప్రధానికి శ్రీ నెహ్రూ పంపిన ఆహ్వానాన్ని చౌఎన్‌లై ఆమోదించడం, సర్వత్రా హర్షింపబడుతున్నది. చైనా – భారత ప్రధానుల సమావేశం బహుశా ఏప్రిల్‌లో జరుగవచ్చు. ఉభయదేశాల ప్రధానులు సమావేశమైనంత మాత్రాననే, చైనా–భారత సరిహద్దు వివాదానికి వెంటనే శాశ్వతపరిష్కారం కాకపోవచ్చునుగాని, ఇండియాతో రాజీకావాలనే ధోరణి చైనాప్రభుత్వ నాయకులకు కలగడం గొప్పవిషయం. మన ఈశాన్య సరిహద్దు మెక్‌మహాన్‌రేఖ అనేదేలేదని, దానిని తాము గుర్తించేదిలేదని; సరిహద్దున వివాదగ్రస్త ప్రాంతాలన్నీ (హిమాలయాలకు దక్షిణాన) చట్టరీత్యా తమవేనని; చైనా ప్రాంతంలోనికి యిండియా సైనికులు దురాక్రమణ జరిపారని చైనా వాదిస్తూ వచ్చింది. ఇప్పుడు చౌఎన్‌లై వ్రాసిన లేఖలో వ్యక్తపరచబడిన స్నేహభావాన్నిబట్టి, రాబోవు సమావేశంలో చైనాప్రభుత్వం వాస్తవిక విధానాన్ని అవలంబిస్తుందని చౌఎన్‌లై యిచ్చిన హామీనిబట్టి, చైనా వైఖరిలో మార్పువచ్చిందని అంగీకరించక తప్పదు. ఈ మార్పుకు, చైనానాయకులలో కలిగిన జ్ఞానోదయం అనేమాటకాని, ముఖ్యంగా క్రుశ్చేవ్ ఒత్తిడే కారణమై వుంటుంది. ఇండియా వాదాన్ని చైనా పూర్తిగా అంగీకరించకపోవచ్చునుగాని యిచ్చిపుచ్చుకొనే వైఖరి పెకింగ్ ప్రభుత్వం అనుసరించవచ్చు.

చైనా ప్రధానిని ఢిల్లీకి ఆహ్వానించడంలో శ్రీ నెహ్రూ రాజతంత్ర్యాన్ని ప్రదర్శించారు. మన న్యాయమైన హక్కులను వ[illegible] కుండా, చౌఎన్‌లైతో సంభాషణలు జ[illegible] పవలసినకూడ శ్రీ నెహ్రూ రాజతం[illegible] ప్రదర్శించవలసి వుంది. ఢిల్లీకి వస్తున్న ప్రధానిని బహిష్కరించరాదు అనుకుంటు[illegible]

—కొస 12-వ పేజీ



● చైనా పిచ్చిపోకడల మూలాన కలిగిన గొడవ సర్దుబాటు చేయుటకే కృశ్చేవ్ స్పెషల్ యాత్ర!
● డీగాలె ఆల్జీరియాపాలసీ ఫలించేటట్లున్నది
● తునీషియా హబీబ్-ఆఫ్ఘనిస్థానపు అమానుల్లా అవుతాడో, టర్కీ కెమల్‌పాషా అవుతాడో!

ప్రొఫెసర్ ఆర్నాల్డ్ టాయన్బీ ప్రపంచప్రఖ్యాతిగన్న చరిత్రకారుడు. లండన్ వాసి. ప్రపంచమంతటా ఈయన చారిత్రికోపన్యాసాలను వినడానికి మేధావులు ఎగబడతారు. కమ్యూనిజం అనే సమస్య పాశ్చాత్యనాగరికతను ఎదిరిస్తున్న సంగతి గ్రహించి, ఆలోచించి పది సంపుటాలుగల ప్రపంచ చరిత్రను ఈయన రచించినాడు. గ్రంథపరిశీలకులు దానిని గొప్పగా పొగడినారు. పాశ్చాత్యనాగరికత తన్నుతాను కాపాడుకోగలదనీ, కొన్ని అవాంతరాలు ప్రగతికి కలిగినా, మానవునిలో దాగివున్న ఓజోనైశక్తి వెల్లుబికివచ్చి మానవజాతిని సంరక్షిస్తుందనీ ఆయన విశ్వాసం. ఆజాద్ స్మారకోపన్యాసాలివ్వడంకోసం ఆయన ఢిల్లీవచ్చివున్నాడు. రాగానే పత్రికా ప్రతినిధులడిగిన కొన్ని ప్రశ్నలకు సమాధానాలిస్తూ ఆయన యిట్లనెను:

'సరిహద్దుల విషయంలో చైనాతో ఇండియాకంటె ఎక్కువగా రష్యాకు పేచీ వుండబోతుంది. పూర్వం తన సరిహద్దులెట్లుండేవని తాము భావిస్తున్నారో ఆ ప్రకారంగా పరిస్థితిని చక్కచేయవలెనని చైనావారు ప్రయత్నిస్తున్నారు. ఇందులో రష్యాకు అపాయంవున్నది. పైకి రష్యన్లు ఆ సంగతిని ప్రస్తావించకున్నా అది నిజమే. సైబీరియాలోఒక భాగం, వ్లాడివోస్టోక్ రేవు. రెండూ 1857లో చైనా ఆధీనంలో వుండినవి. పూర్వం ఇతరులు తమర్ని అణిచిపెట్టినందున ఇప్పుడు తాము విజృంభించవలెనని చైనావారు భావిస్తూవుండవచ్చును. ప్రపంచంలో తనస్థానమెక్కడ అనే విషయంలో మునుపటికీ యిప్పటికీ వారి అభిప్రాయాలలో గొప్పమార్పువచ్చింది. ఇండియాలోకూడా యిటువంటిమార్పువచ్చింది. కాని ఈ మార్పు నెమ్మదిగా వచ్చినందువల్ల దాని ప్రభావం సౌమ్యంగా వుండినది. ఇండియాకద్ద తేజరు; ధూర్త్యంలేదు. చైనా ఇతర సీమలలోకి చొరబడవలెనని సంకల్పించింది. మిలిటరీ చర్యలవలనకాక ఇతరత్రా లోనికి చొచ్చుకుపోవడంవల్ల కార్యసాధన కావలెనని చైనా అభిప్రాయం. అది సింగపూర్‌లో స్పష్టమైనది.'

టాయిన్బీ అభిప్రాయానికి సరిపోయే సంఘటనలుకూడా కొన్ని కానవస్తున్నవి. 1950-లో స్టాలిన్ - మావో ఒప్పందం జరిగింది. అనగా రష్యా - చైనాల స్నేహం ఒకేడు వర్ధిల్లింది. ఇటీవల ఆ ఒప్పందపు పదవ వార్షికోత్సవాన్ని చైనా సంరంభంతో జరుపుతూవుంటె కృశ్చేవ్ చైనా వెళ్లలేదు. కాగా, చైనాతో పేచీపెట్టుకున్న ఇండియాతో మంతనాలు సాగించడానికి ఇక్కడికి వచ్చాడు.

దీనిభావమేమి అని సూక్ష్మంగా పరిశీలిస్తే, రష్యా - చైనాలకుగల భేదాలకంటె అపోహలే ఎక్కువగలవు; కాని ఇదివరకటికంటె ఆభేదాలు ఎక్కువవుతున్నవి. రష్యా-చైనా తేడాలీనాటివి కావు. యుగయుగాలనాటివి. అవి అడుగున అట్లానే వున్నవి. చైనా జనాభా విపరీతంగా పెరిగేకొలదీ, పడమటికీ ఉత్తరానికీ ప్రాకిపోవలెనని చైనావారు తాపత్రయ పడుతున్నారు. మంగోలియా, సింకియాంగ్, మంచూరియా - ఈ ప్రాంతాలన్నీ రష్యా - చైనా సరిహద్దులు. 1923 నాటికీ, నేటికీ ఇక్కడి జనాభా రెండింతలైనది. ఈ సరిహద్దులను ఆవలకు నెట్టడానికి చైనావారు సహజంగా ఉత్సాహిస్తారు.

రష్యా-చైనా భేదాలు సహజీవన సిద్ధాంతాన్నిగూర్చి ఏమీలేవు. దానిని అమలుజరపడంలో కొంచెం దృష్టిభేదం వున్నది. తన సత్తువకు ప్రగతికి నిర్విఘ్నంగా సాగిపోవడానికి రష్యాకు వ్యవధి కావలెను. జాగృతి పొందిన జనాభాను తృప్తిపరచడంకోసం వారికో వ్యాసంగాన్ని చైనా కల్పించవలెను; ఎదట తమకు వైరాగ్యం వున్నదని నమ్మితే జనం ఏకంగా ప్రభుత్వాన్ని సమర్థిస్తారు. (చైనా గొడవ మనకు సంప్రాప్తమైన తర్వాత మనవద్దా అట్టి ప్రయత్నం కొంత జరిగింది గాని దాని మర్మాన్ని ఇతరులు కనిపెట్టగానే ప్రయత్నశీలురు సద్దుకున్నారు. ప్రజారాజ్యానికీ,నియంతల రాజ్యానికీ అదే తేడా).

రష్యన్లు, చైనావారికి ఇంతవరకు, గట్టి బేరసారాలు జరిగినమీదట, 430 మిలియన్ల డాలర్ల (430,000,000 డాలర్లు) విలువగల సాయం అమాంబాకతుగా చేశారు. రష్యానుంచి చైనాకువచ్చే సరుకులకంటె చైనానుంచి వెళ్లేసరుకుల విలువ 250,000,000 (250 మిలియన్ల) డాలర్లు అదనంగా వుంటున్నది. రష్యా స్పుత్నిక్కులు వగైరాల బలం చైనాకు అర్థమవుతుంది. చైనా ఈ విధంగా రష్యామీద అనేకరకాల ఆధారపడివున్నది.

ఐనప్పటికీ తాత్వికంగా చైనా తన ఆధిక్యాన్ని వెల్లడిస్తూ వచ్చింది. కమ్యూనిస్టు సాంప్రదాయానుసారంగా చైనా విప్లవం జరగలేదు. అభూతపూర్వకంగా అది సంభవించింది. అది నకలీకాదు; క్రొత్తది; మరొక వింత. ఈ దెబ్బన మావో కమ్యూనిస్టు వుద్యమంలో ఘనతవహించిన స్థానాన్ని, రష్యా నాయకులకంటె మించి, అందుకున్నాడు. ఆ వూపులో కమ్యూనిస్టుల కందిన యూరప్ రష్యాగొడవలలో హితోపదేశం ఆరంభించాడు. రష్యన్లకు పోలెండువారికి కలిగిన అభిప్రాయ భేదాల సమయంలో చైనావారు పోలండ్ వారిని బలపరచారు; హంగరీ తిరుగుబాటు నణచడంలో రష్యా ప్రతిష్ఠ దెబ్బతిన్నప్పుడు రష్యాను పైకి

—కొరవ 9-వ పేజీలో

మాస్కోమగువలను పెండ్లాడి బేలపోయిన భారతీయులు!

ఏదో శిక్షణకో, అనువాదకులుగానో మాస్కోకు పోయిన పదిమంది భారతీయులు, మాస్కోమగువల వలపు వలలలో చిక్కుకొని, వారిని పెండ్లాడి, అపిదప మోసగింపబడిన శోచనీయమైన వుదంతమొకటి ఒక బొంబయి వారపత్రికలో ప్రకటితమైంది.

పెండ్లాడిన పదిమందిలో తొమ్మిదిమంది తమభర్తలతోగూడా భారతదేశంవచ్చారు. హాయిగా కాపురంజేస్తూ రష్యాలో దొరకని నగలు, గుడ్డలు వగైరా కోరిన వస్తువులు కావలసినన్ని సేకరించుకున్నారు. ఇదంతా మామూలుసంసార వ్యవహారమే ననుకున్నారు — ఒక్కొక్క వనిత చెప్పకుండా పరారు చిత్తగించేవరకు! కడకు తొమ్మిదిమందీ సోవియట్‌దేశం చేరుకున్నారట!

మాస్కోలోనే నిల్చిపోయిన భారతీయునికథ మరీవిదారకమైనది. తాను ఒక మాస్కో యువతిని గాఢంగా ప్రేమించాడు. నేరుగా ఇండియాకువచ్చి అగ్నిసాక్షిగా వివాహమాడిన భార్యకు విడాకులిచ్చి, తిరిగివచ్చాయి రష్యాయువతిని పెండ్లి జేసుకున్నాడు. నూత్న జీవితం రసవంతంగా వున్నది. తనకొచ్చేడబ్బును ఆమెపేరుతో బ్యాంకులో నిల్వచేయ మొదలుపెట్టాడు. ఆ డబ్బు 75 వేలు రూబుల్సు అయ్యేవరకు ఆ వనిత అతని ముద్దుముచ్చటలు తీర్చుతున్నట్లు నటించింది. ఆ తర్వాత అతనికి విడాకులిచ్చి వైదొలగింది. పండంటి సంసారాన్ని పాడుజేసుకొని, హృదయాన్ని భగ్నంజేసుకొని, చెవులు జాడించుకొని ఆ భారతీయుడు స్వదేశం చేరుకున్నాడు.

నచ్చిన నమూనాలు
మీరు మెచ్చే తయారీలు

నిత్యమూ మారే మన అభిరుచుల కనుగుణంగా క్రొత్త నమూనాలలో, కొంగ్రొత్త పద్ధతులలో చేనేత వస్త్రాలు తయారుకావాలి. అందుకుగాను చేనేత కళాకారులకు తగు సూచనలు, సహాయం చేయడానికి మద్రాసు, బొంబాయి, కలకత్తా, వారణాసి నగరాలలో సాంకేతిక సహాయ కేంద్రాలు స్థాపింపబడ్డాయి. ఈ కేంద్రాలలో సాంకేతిక విషయాలను గూర్చి బోధించడమే కాక, రంగులు వేయడం, నేత మొ॥ వాటిలో ఆధునిక పద్ధతులపై శిక్షణకూడా ఇవ్వబడుతున్నది.



చేనేత వస్త్రాలు

మన ఆర్థిక విధానంలో,
ఒక కీలక పరిశ్రమ
ఆల్ ఇండియా హాండ్‌లూమ్ బోర్డు,
పోస్టు బ్యాగ్ నెం. 10004, బొంబాయి-1



ఆంధ్ర శాసన సభ

సహకార వ్యవసాయం

—o—

నిష్ప్రయోజనమని విమర్శించిన సభ్యులతో ఏకీభవించిన రివిన్యూమంత్రి శ్రీ రంగారెడ్డి

ఆంధ్ర శాసనసభలో బడ్జెట్ చర్చలు, యీసారి ఉద్రిక్త వాతావరణంలో, ఆవేశ కావేశాలమధ్య ప్రారంభమైనవి. ఇందుకు ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య గారి బోనకల్లు (ఖమ్మంజిల్లా) ఉపన్యాసం కారణం. ఇది ప్రతిపక్ష సభ్యులను కొంత రెచ్చగొట్టింది. అసలు వాయిదా తీర్మానంతో బడ్జెట్ చర్చలు ప్రారంభం కావడం గమనార్హం.

వాయిదా తీర్మానం

బడ్జెట్ పై చర్చలు ప్రారంభమయ్యేముందు, ముఖ్యమంత్రి బోనకల్లు ప్రసంగంగురించి చర్చించాలని ప్రతిపక్ష నాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య వాయిదా తీర్మానాన్ని ప్రవేశ పెట్టారు. కమ్యూనిస్టు ఉద్యమాన్ని నాశనం చేయలేనని, ప్రజల్ని రెచ్చగొడుతూ ముఖ్యమంత్రివంటి బాధ్యతగలవారు ప్రసంగించడం ఎవరికీ మంచిదికాదని శ్రీ సుందరయ్య చాలాశాంతంగా, ఆవేశంగా మాట్లాడారు. స్పీకరు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు వాయిదా తీర్మానాన్ని త్రోసిపుచ్చుతూ, ముఖ్యమంత్రి ఆ విధంగా మాట్లాడినట్లు తాను నమ్మజాలనన్నారు. తాను అట్లా ప్రసంగించలేదని ముఖ్యమంత్రి సర్దుకున్నారు. బోనకల్లుసభలో పాల్గొన్న కాంగ్రెసు శాసనసభ్యురాలు శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ, ప్రజలు ఆత్మరక్షణ చేసుకోవాలని మాత్రమే ముఖ్యమంత్రి చెప్పారని వత్తాసు పలికారు. ఆత్మరక్షణకై దెబ్బకొట్టమని, ముఖ్యమంత్రేకాదు ప్రధాని శ్రీ నెహ్రూకూడ ప్రజలకు సలహాయివ్వవచ్చునని స్పీకర్ బలపరచారు.

బడ్జెట్ పై చర్చప్రారంభం

రాష్ట్రబడ్జెట్ పై చర్చను ప్రతిపక్షనాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్యగారు ప్రారంభించారు. వాయిదా తీర్మానం వెంటనే బడ్జెట్ పై చర్చ ప్రారంభం కావడంతో అంతకుముందు వ్యక్తమైన ఆవేశ కావేశాలు బడ్జెట్ పై చర్చల్లోకూడ, ప్రసరించాయి. ప్రతిపక్ష నాయకుడు శ్రీ సుందరయ్యగారు, శాసనసభా చర్చలలో చాల నిదానంగా, నిర్మాణాత్మకంగా మాట్లాడుతారని ప్రతీతి. కాని వారు యీసారి కట్టుతప్పి మాట్లాడారు. బహుశా అంతకుముందు వాయిదా తీర్మానం వీగడం కొంతకారణమై యుండవచ్చు.

దేశంలో నిరుద్యోగం తాండవిస్తూ ధరలు విపరీతంగా పెరిగిపోతుంటే రాష్ట్రం సౌభాగ్యవంతంగా వుందని ఆర్థికమంత్రి, తన బడ్జెట్ ప్రసంగంలో, చెప్పుకోవడం విచిత్రంగా వుందనీ; ఈ బడ్జెట్ అంతా ఒక పెద్ద మోసంగా, నాటకంగా వుందనీ; దీనికి వినియోగిస్తున్న కాగితాలన్నీ వృధాఅనీ; బడ్జెట్ అంచనాలకు వాస్తవంగా ఖర్చయినట్లు చూపబడిన అంకెలకు ఎక్కడా పొంతన లేదనీ; బడ్జెట్ కేటాయింపులను మంత్రులు తమ యిష్టంవచ్చినట్లు మార్చుతున్నారనీ; ప్రభుత్వం శాసనసభను గౌరవించడంలేదని వ్యక్తమౌతున్నదనీ, తీవ్రమైన ధోరణిలో, శ్రీ సుందరయ్యగారు చేసిన విమర్శ శాసనసభ్యులకే కాదు, లాబీవర్గాలనుకూడ ఆశ్చర్యపరచింది.

సభ్యుల అభినందనలు, విమర్శలు

గత 25 తేదీనుండి బడ్జెట్ పై చర్చలు జరుగుతున్నాయి. ప్రభుత్వ పక్షాన, ప్రతిపక్షాల తరఫున చాలమంది సభ్యులు ప్రసంగించారు. కొందరు అభినందలు సమర్పిస్తే, మరికొందరు విమర్శల వర్షం కురిపించారు. పన్నులు వేయకుండా లోటు, మిగులు లేని బడ్జెటును సమర్పించినందుకు మొత్తంమీద కాంగ్రెసు సభ్యులు ఆర్థికమంత్రిని అభినందించారు. కాని ద్రవ్యోల్బణపు పరిస్థితులను గురించి, బడ్జెట్ లో ధరల పెరుగుదలను అరికట్టే సూచనలు లేనందుకు, ప్రతిపక్ష సభ్యులతోబాటు కాంగ్రెసుపక్ష సభ్యులుకూడ విమర్శించారు. ముఖ్యమంత్రి బోనకల్లు ఉపన్యాసాన్ని సాకుగా తీసుకొని కమ్యూనిస్టు పక్ష సభ్యులు రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవని గోల పెట్టారు. కొందరు సభ్యులు ముఖ్యంగా కాంగ్రెసువారే, నీరా దుకాణాలు కల్లు గడ్డలు మారినవనీ, వాటిని మూసివేయాలని కోరారు. నీరా దుకాణాలను కేంద్ర ప్రభుత్వానికి ఆదాయపురాబడి వుండగలదని శ్రీ అంబోసిరెడ్డి సూచించారు. పరిశ్రమ స్థాపన విషయంలో ఆంధ్రప్రదేశ్ వె

—కొంద 9వ పేజీలో

కడుపునిండే లోకజ్ఞానం.

- వెటరినరి హాస్పిటలంటే ప్రసూతి వైద్యశాల!
- 'లైట్‌హౌస్' అంటే 'వైట్‌హౌస్'!
- కామరాజు నాడార్ ఈజిప్టు అధ్యక్షుడు!
- శివాజీ గొప్ప మొగల్ చక్రవర్తి!
- బౌద్ధమత స్థాపకుడు గురు నానక్!

ప్రభుత్వోద్యోగాలనుకోరే తెలుగు యువకులు కొన్ని ప్రశ్నలకిచ్చిన సమాధానాలను చూస్తే వారి లోకజ్ఞానానికి కడుపు నిండిపోతుంది. సర్వీసుకమిషన్ యిటీవల వాటిని ప్రకటించింది.

వెటరినరి హాస్పిటల్స్(పశువైద్యశాలలు) అంటే, ప్రసూతి చికిత్సాలయాలు అని ఒక ప్రబుద్ధుడు వ్రాశాడు.

మరొక తెలివిగల యువకుడు 'లైట్ హౌస్' అంటే, అమెరికన్ అధ్యక్షుని అధికార నివాసమని వెలిబుచ్చాడు. 'లైట్ హౌస్' శబ్దానుకరణనుబట్టి 'వైట్ హౌస్' అనుకున్నాడు కాబోలు.

మరొక ప్రజ్ఞాశాలి దలైలామా అంటే శాంసన్‌ను ప్రేమించిన యువరాణి అని వ్రాస్తే; రెండవ స్పుత్నిక్‌లో పంపబడిన కుక్క అని మరొకరు; దాల్మియాసిమెంటు కంపెనీ సంస్థాపకుడు అని వేరొకరు పేర్కొన్నారు.

కొందరు నాయకులనుగూర్చి తమకున్న పరిజ్ఞానాన్నంత కుమ్మరించారు యీసర్వీస్ కమిషన్ విద్యార్థులు. కామరాజనాడారు ఈజిప్టు అధ్యక్షుడని వ్రాశారొకాయన. అట్లీ పాకిస్థాన్ ప్రధాని అని పేర్కొన్నా రింకొకరు. శివాజీని గొప్ప మొగల్ చక్రవర్తిక్రింద జమకట్టారొక వివేకవంతుడు. బౌద్ధమత సంస్థాపకుడు గురునానక్ అని వుల్లేఖించారొక బుద్ధిమంతుడు.

ఇక పంచమాంగదళ మనేదానికి, 'రాంజీట్రోఫీ' అనేదానికి వీరిచ్చిన నిర్వచనాలు అపూర్వమైనవి.

ఈవిధంగా వున్నది మనవారి లోకజ్ఞానం. సర్వసామాన్య విషయాలుగూడా తెలియని యిలాంటివారు చదువుకున్నవారుగావడం సిగ్గుచేటైనవిషయం.

——

ఇతర జిల్లాలు

విజయవాడ అభివృద్ధి కార్యక్రమాలు


విజయవాడ మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసరు శ్రీ అజిత్ సింగ్ గారు, 1960-61 సంవత్సరానికి మునిసిపల్ బడ్జెట్‌ను ప్రభుత్వానికి సమర్పించారు. విజయవాడ పట్టణాభివృద్ధికి వారు కొన్ని ముఖ్యమైన ప్రతిపాదనలు చేశారు. విజయవాడ మురుగునీటి, మంచినీటి పరిశుభ్రతా పథకాలకు రు. 9 లక్షల 54 వేలు; మంచినీటిని పరిశుభ్రపరిచే రెండు క్లోరిన్ యంత్రాలకు, లో లెవల్ రిజర్వాయర్‌కు ఒక క్రొత్త రికార్డర్‌కు రు. 27 వేలు; ఇంద్రకీలాద్రి పై హైలెవల్ రిజర్వాయరుకు రు. 10 వేలు, మెయిన్ పంపులను పొడిగించడానికి రు. 20 వేలు కేటాయించాలని కోరారు.

పట్టణంలో రోడ్లపై రద్దీ తగ్గించుటకు, కాలవలపైన రిక్షాలు పోవుటకు వీలుకలిగించేందుకు ఐదు కాలవలమీద క్రొత్త బ్రిడ్జీల నిర్మాణానికి రు. 2 లక్షలు కేటాయించారు. సత్యనారాయణపురం రైల్వే స్టేషన్ వద్ద రైల్వేమీదుగా కాలినడకకు వుపయోగపడే బ్రిడ్జి; క్రొత్తపేటవద్ద ఇంద్రకీలాద్రి గుండా రోడ్డువేయడానికికూడ పెద్ద మొత్తాలను కేటాయించారు. పురపాలకసంఘ కార్యాలయానికి క్రొత్త భవనం నిర్మించడానికి రు. 6 లక్షలు; మునిసిపల్ ఆడిటోరియమ్‌కు రు. 1 లక్షా 50 వేలు కేటాయించారు. దీనికి గాను డాక్టర్ తుమ్మలపల్లి హరినారాయణ రు. 50 వేలు విరాళంగాయిచ్చారు. పట్టణం చూచేందుకు శోభాయమానంగా వుండాలని కాలవగట్లపై పార్కులకు రు. 30 వేలు; క్రొత్త ప్రసూతి శిశుసంరక్షణ కేంద్రానికి రు. 10 వేలు; మురుగుదొడ్లకు పాయిఖానాదొడ్లకు రు. 68 వేలు; పాఠశాలల క్రొత్తభవనాల నిర్మాణానికి రు. 1 లక్ష 10 వేలు కేటాయించారు.

* * *

గత 24 తేది విజయవాడ ప్రేజర్ పేటలో


—కొంద 8-వ పేజీలో



కవిరాజ్ యమ్. యమ్. సేన్‌గారి

— అమృతవల్లి కషాయం —

యిది మన దేశపు సుగంధపాలతో తయారు చేయబడును. రక్తహీనత, నిస్సత్తువ, శరీరము కృశించిపోవుట గజ్జి, తీట వగైరా చర్మరోగములను పోగొట్టును. ఈ ఔషధము ప్రతి యొక్క బొట్టు క్రొత్తగా సంపాదించిన ఒక్కొక్క నెత్తురు చుక్క.



— మా స్టాకిస్టులవద్ద లభించును —

పాత్రుడుగారి బాలసంజీవిని (రిజిస్టర్డు)

పిల్లల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులను నివారించును

డాక్టర్ పిల్లా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్స్

19, దక్షిణమాడవీధి - మైలాపూరు - మదరాసు-4. ఫోన్ నెం. 71354 రు.

బ్రాంచి:- 7, సారంగపాణికోవిల తూర్పువీధి - కుంభకోణము.

అన్ని మందులషాపులలోను దొరకును



కనిగిరి అగ్ని ప్రమాదాలు

చీర్లదిన్నె, కొత్తపల్లె, గురవాజిపేటలలో విపరీతనష్టం

కనిగిరితాలూకా చీర్లదిన్నె గత 21 తేది మధ్యాహ్నం అగ్నిప్రమాదానికి గురియైనది. గ్రామంలోని 30 యిండ్లూ తగులబడి భస్మీపటలమైనవి. అందరూ పొలంలో వున్న సమయమూలో యీ ప్రమాదం సంభవించినందున, యిండ్లలోని వస్తువులు కాపాడుకొనుటకు వీలులేకపోయింది. తిండి, గుడ్డకు బాధితులు ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం తక్షణం సహాయకడవలెను.

—జిల్లా వెంకటేశ్వర్లు.

* * *

కనిగిరి తాలూకా రావిగుంటపల్లి మజరా కొత్తపల్లెలో గత 20 తేది 60 యిండ్లు సమూలంగా దహనమైనవి. నష్టం షుమారు 30 వేలుంటుందని అంచనా.

గురవాజిపేటలోకూడా ఫిబ్రవరి 22 తేది ఆరిండ్లు అగ్నికాహుతియైనవి. నష్టం కొదివేల రూపాయలు.

పై గ్రామాల అగ్నిప్రమాద బాధితులందరూ నిస్సహాయస్థితిలో వున్నారు. ప్రభుత్వం వీరిని ఆదుకోవలెను.

—షేక్ దస్తగిరిసాహెబు.

* * *

కందుకూరు తాలూకా కొఖవరం హరిజనవాడలో గత 19 తేది సాయంకాలం నాల్గు యిండ్లు కాలిపోయినవి.

అదేరోజు అదేసమయంలో కందుకూరుకు రెండుమైళ్ళ దూరానవున్న కంకిరెడ్డిపాలెంకూడా అగ్నిప్రమాదానికి గురియైనట్లు తెలుస్తున్నది.

—సోమరాజుపల్లి వెంచయ్య.

* * *

నాయుడుపేటలో మంత్రి శ్రీ సుబ్బారెడ్డి

సమితి ఆహ్వానంపై పెద్దపరిశ్రమల మంత్రి శ్రీ ఏ.సి. సుబ్బారెడ్డిగారు గత 23 తేది వుదయం విచ్చేశారు. బాలురుబాలికలు, స్వాగత అర్చీలు మున్నగు ప్రత్యేక ఏర్పాట్లతో మంత్రిని వుత్సవంతో ఘనంగా సన్మానించి తీసుకవచ్చారు. బ్లాకు ఆఫీసువద్ద జరిగినసభకు సమితి అధ్యక్షుడు శ్రీ పల్లేటి సుబ్రహ్మణ్యం నాయుడుగారు అధ్యక్షతవహించారు. సమితి తరఫున స్వాగత పంచరత్నములు, కోర్కెల వినతిపత్రమును శ్రీ అరవభూమి బలరామరెడ్డిగారు సమర్పించారు. శ్రీ నీలం సంజీవరెడ్డిగారు కాళహస్తి తాలూకాలో స్వర్ణముఖికి ఆనకట్టలు కట్టించి ఆ రైతాంగానికి సహాయపడినట్లు, సూళ్లూరుపేట తాలూకాలోకూడా ఆదేనదికి ఒక ఆనకట్ట కట్టించవలసింగా వినతిపత్రంలో కోరారు. ప్రయిమరీ హెల్తుసెంటరును దొరవారి సత్రంలో నెలకొల్పవలసిందిగా శ్రీ యల్. సి. నారాయణరెడ్డిగారు కోరారు. నాయుడుపేట లోకల్ ఫండు ఆస్పత్రిని అభివృద్ధి చేయవలసిన ఆవసరాన్నిగూర్చి శ్రీ పెసల గురవ్వ గారు వివరించారు.

సుబ్బారెడ్డిగారు తనను సన్మానించిన నాయుడుపేట సమితికి కృతజ్ఞత తెల్పుతూ, సభలో అడిగిన కోర్కెలన్నీ తీర్చాలంటే జిల్లాకంతకూ కేటాయించబడిన సొమ్ముంతా కావలసివస్తుందన్నారు. ప్రజల సహకారంతో పంచాయతీ సమితే అన్ని అభివృద్ధి కార్యాలను నిర్వహించవలసి వుంటుందని, ప్రాజెక్టులు, విద్యుచ్ఛక్తి మున్నగు పెద్దపనులను మాత్రం ప్రభుత్వం చేస్తుందని చెప్పారు. ప్రయిమరీ హెల్తు సెంటరుకు సంబంధించి సమితి మెజారిటీ నిర్ణయాన్ని ప్రభుత్వం ఆమోదిస్తుందన్నారు. కలాన్నిబట్టిగాక, పేదరికాన్నిబట్టి అన్నికులాల విద్యార్థులకు వుచితవేతన సౌకర్యం కల్గిస్తున్నామన్నారు. శ్రీ అరవభూమి బలరామరెడ్డిగారి వందనసమర్పణంతో కార్యక్రమం ముగిసింది.

సుబ్బారెడ్డిగారి గౌరవార్థం మధ్యాహ్నం ఘనమైన విందు జరిగింది. శ్రీ పమువులేటి సిద్ధయ్యనాయుడు ప్రభృతులంతా పాల్గొన్నారు.

—ఓ. వి.



కావలి హాస్పిటల్ డాక్టర్లు శ్రీ బి. కృష్ణరావు, వారి ధర్మపత్ని శ్రీమతి లక్ష్మీ కృష్ణరావుగార్ల ప్రోత్సాహంతో నిర్మాణమైన జనరల్ వార్డును యిటీవల గవర్నర్ సతీమణి శ్రీమతి లలితాపవార్ సందర్శించినప్పటి చిత్రం. ఎడమనుండి : డాక్టరు కృష్ణరావు, డాక్టరు లక్ష్మీకృష్ణరావు, శ్రీమతి లలితాపవార్ గారలను వరుసగా చూడవచ్చు. చివరనున్న ఇద్దరు, దాతలు - శ్రీ బి. కోటారెడ్డి - వి. తిరుపతిరెడ్డి


అన్నమేడు శిబిరం

నాయుడుపేట సమితి ఆధ్వర్యంలో గత 19 నుండి 21 తేదివరకు గ్రామ సహాయకుల శిక్షణశిబిరం నిర్వహించబడింది. మూడురోజులపాటు అన్ని అభివృద్ధి కార్యక్రమాలపై వుపన్యాసాలేగాక, నృత్యాలు, నాటకాలు, పాటలు, ఆటలపోటీలు చాలవుత్సాహంగా జరిగినవి. పంచాయతీ అధ్యక్షుడు శ్రీ వేమూరు వేణుగోపాలరెడ్డి బి.ఏ. చక్కని ఏర్పాట్లుచేశారు. బాలలసంఘం ప్రెసిడెంటు తేరీసాను వెంచమ్మ, శ్రీ గోవిందయ్య ప్రభృతులు గేయనాటికలను నిర్వహించారు. పాకాలలో "దుకాణదారులేని దుకాణం" (ఆనెస్టీ షాప్) ప్రోత్సాహకరంగా నిర్వహింపబడడం ఆదర్శంగా వున్నదని యస్. ఇ. ఓ. శ్రీ ఆత్రేయ ప్రశంసించారు. ఈ షాపును వెంచమ్మగారే నడుపుతున్నారు. ఆటలపోటీలలో గెలుపొందినవారికి వేణుగోపాలరెడ్డిగారు బహుమతులు పంచారు.

—ఓ. వి.

'దానకళాప్రపూర్ణ'- శ్రీ తిక్కవరపు రామరెడ్డి

విడుబ్రోలు కళాశాల పాలకవర్గంచే బిరుదప్రదానం



సాహిత్య పోషకులు, వదాన్యశేఖరులు శ్రీ తిక్కవరపు రామరెడ్డిగారిని, గత 27 తేది, విడుబ్రోలు శ్రీ పి. బి. యన్. కళాశాల పాలకవర్గంవారు 'దానకళాప్రపూర్ణ' బిరుదప్రదానంచేసి, ఘనంగా సత్కరించారు.

27 తేది కళాశాల వార్షికోత్సవ సభకు అధ్యక్షత వహించుటకు శ్రీ రామరెడ్డిగారు విడుబ్రోలు విచ్చేశారు. ఆనాటి వుదయం కవి సమ్మేళనం జరిగింది. ఆ భువనవిజయసభకు శ్రీ రామరెడ్డిగారే అధ్యక్షత వహించారు. అష్టదిగ్గజములవంటి మహాకవులు ఎనమండుగురు పైకపితోస్థితిలో పాల్గొని వారివారి కావ్యగానములచే పద్యములను గ్రహముగ్ధుల చేసిరి. ఈ సందర్భంలో రామరెడ్డిగారు మెచ్చుకోవ్వా, కవుల ఆర్థిక పరిస్థితిని గూర్చి, అనుగ్రహించగా వేంకోలనిగా వున్న కావ్య ప్రతులనుగూర్చి సానుభూతి పూర్వకంగా వివరిస్తూ, ఏమిలేకున్నా తమ కావ్యములను వినురసజ్ఞులుంటే కవులకు అంతకంటే మహానందకరమైన విషయం వేరొకటుండదన్నారు.

—తరువ 11.వ పేజీలో

మాంబట్టు రేడియో

గ్రామీణ రేడియోగొంతు ఆరుమాసాలనాడు మూడిపోయింది. ఎన్నిసార్లు విన్నవించుకున్నా పరిశీలించిన నాధుడు లేడు. ఏమిటీ గ్రుడ్డిదొరతనం? పై అధికార్లయినా విచారించవలెను.

—గ్రామీణుడు.

కావలి కవిపూజ

స్థానిక జిల్లాపరిషత్ బహుళార్థ సాధక పాఠశాల విద్యార్థులు హెడ్ మాస్టరు శ్రీ కామకోల రామస్వామిరావుగారి ఆధ్వర్యమున గత నెల 18 నుండి 20 తేదీవరకు సాంస్కృతిక - వైజ్ఞానిక మహోత్సవాలను

—తరువ 8 వ పేజీలో

పిల్లల లివరు, ప్లీహ వ్యాధులకు

జమ్మివారి 'లివర్‌క్యూర్'

మా ఖాతాదారుల సౌకర్యార్థం - లాభానికి యీ దిగువ కనుపరచిన ప్రదేశాలలో ఉచితముగా పరీక్షించి సలహాలు పొందుటకు మా డాక్టరు అందుబాటులో వుందురు.

ప్రదేశము:	తేది:	సమయం:	అడ్రసు:
ఖరగ్‌పూర్	4 ఉ॥ 9 గం॥ మొ॥ 11 గం॥ వరకు - సా॥ 3 గం॥ మొ॥ 5 గం॥ వరకు		యునైటెడ్ మెడికల్ స్టోర్సు - N.T.E. 155, రైల్వేమార్కెటు
నెల్లూరు	6 ,,	9 నుండి 11 వరకు	అజంతా హోటల్ - ట్రంకురోడ్డు.
సికింద్రాబాద్ Dn.	8 ,,	9 నుండి 12 వ.	తాజ్ మహల్ హోటల్ - సరోజినీదేవిరోడ్డు
హైదరాబాద్	9 ,,	,,	న్యూ తాజ్ మహల్ హోటలు - రెసిడెన్సీరోడ్డు
తెనాలి	12 ఉ॥ 9 గం॥ నుండి 11 గం॥ వ.		కన్యకా పరమేశ్వరి సత్రం
గుంటూరు	14 ,,	,,	మెడికల్ స్టోర్సు - కొత్తపేట
బెంగుళూర్	15 ఉ॥ 9 గం॥ మొ॥ 11 గం॥ వరకు సా॥ 4 గం॥ మొ॥ 6 గం॥ వరకు		మెసర్సు సిటీ కెమిస్ట్సు - పాక్సీ
మచిలీపట్టణము	16 ,,	,,	ఆనందఫార్మసీ - కెమిస్ట్సు - సినిమారోడ్డు
రాజమండ్రి	19 ,,	,,	ఈశ్వరరావు & కో., జమ్ములు పేట ఏజన్సీ - 3/101, ఇన్నీస్ పేట
భీమవరం	20 ,,	,,	ప్రకాశ్ సన్సు & కంపెనీ - సంతమార్కెట్టు

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్సు, మద్రాసు

బ్రాంచీలు

నం 17/281, పిం ఫస్ట్లైను - గాంధీనగర్ - బకింగ్‌హామ్‌పేట పోస్టు - విజయవాడ - 2.
ఓంగోలు. ట్రంకురోడ్డు. నం. 132/1 నం. మహాత్మా గాంధీరోడ్డు - కర్నూలు.

నెల్లూరు నలుచెరగుల్లో

విమర్శకుడు

నెల్లూరుకు పాలిటెక్నిక్ గూడా రానివ్వరా?

కార్యాలయదృష్ట్యా నెల్లూరు అన్నిటికీ ఎంతో అనుకూలమైనా, అన్నివిధాల అంతగా విస్మరించబడుతున్నది. పరిపాలనా గతంగా ఏ వృత్తి విద్యాశాలలుగాని, పరిశ్రమగాని, మరేదైనాగాని ఆంధ్రదేశంలో నెలకొల్పే అవకాశమున్నప్పుడు, ఆంధ్రమంత్రాంగానికి నెల్లూరు పట్టణమనేది ఒకటున్నట్లు గూడా కనపించడంలేదు. అట్లనే వున్న సంస్థల అభివృద్ధి విషయంలోగూడా వారి వైఖరి సానుభూతి రహితంగా వుంటున్నది.

ఉదాహరణకు చూడండి. నూరేళ్లనుండిన గవర్నమెంటు హాస్పిటల్ వున్నది. భవనాలుగాని, పడకలసంఖ్యగాని స్థాపించబడినవాడు ఎట్లుండినదో యీనాడూ అట్లనే వున్నది. లక్షజనాభాగల టవునుకు, 17 లక్షల జనసంఖ్యగల జిల్లాకు యీ హాస్పిటల్ ఒక్కటే దిక్కు. హాస్పిటల్లో చేర్చుకోదగిన కేసులకు గూడా స్థలంలేదు; బయటరోగులకు సరిపోయే మందుల సరఫరా వుండదు. అచ్చటకు పోయి ఆ రోగుల రద్దీని, గోడునుచూచి హృదయం కరిగిపోతుంది. వెనీరియల్ శాఖ కొట్టాల్లో, ఎర్రదుమ్ములో వున్నది. ఇక నాలుగు రోజులుపోతే ఆ డాక్టరు రోగిగా మారవలసి వస్తుందేమో ననిపిస్తుంది! అంత దుర్దశలో వున్నది ప్రభుత్వ ఆస్పత్రి!

బోధనకు అవసరమైన కేసులు లేనిచోట్ల వైద్యకళాశాలలు నెలకొల్పుతున్నారు; రోగులసంఖ్య చాలినంత లేని ప్రదేశాలలో జనరల్ హాస్పిటల్సును ఏర్పరుస్తున్నారు. ఏ వసతులు లేకపోయినా, ఏడుకొండల వెంకన్న కటాక్షంవలన తిరుపతిని విద్యానగరంగా అభివృద్ధిపరుస్తున్నారు. ఇతర పట్టణాలు అభివృద్ధి చెందుతున్నవని మేము ఈర్ష్యచెందడంలేదు. మంచినీటివసతి, ఆహారవసతి, స్థలవసతి, యితర అన్ని హంగులుగల ఆరోగ్యనగరమైన నెల్లూరులో ఒక ముఖ్య వృత్తికళాశాలనైనా స్థాపించకపోవడానికి; అవసరంవున్నా వైద్యసౌకర్యాలను అభివృద్ధిపరచకపోవడానికి న్యాయమైన నిరసనను తెలియజేయక తప్పదు.

ఈ పరిస్థితికి కేవలం ప్రభుత్వాన్ని నిందించి ప్రయోజనంలేదు. నెల్లూరులో ప్రజాభిప్రాయమనేది శూన్యంగా వుంటుంది. ఇలాంటి విషయాలను పట్టించుకునే వ్యక్తి వుండడు. దాదాపు ఇరవైమంది ప్రజాప్రతినిధులున్నారు. కాని యిటువంటి ప్రజాహిత కార్యాలు తమకు సంబంధించినవి కావనుకుంటారు వీరు. ప్రజలు, ప్రజాప్రతినిధులే మౌనంగా వున్నప్పుడు, ఆందోళనవల్ల పనులు జరిగే యీ ప్రజాస్వామ్యంలో, వెనుకబడిపోవడంతప్ప వేరు ఫలితం వుండదు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, పెద్దలు ఆందోళన చేసి హాస్పిటల్ అభివృద్ధి సత్వరం జరుగునట్లు కృషిచేయవలసి వున్నది.

* * *

విద్యా విషయకంగాగూడా నెల్లూరు అడుగునే వున్నది. ప్రణాళికలు ప్రసాదిస్తున్న ఏ ఒక ప్రత్యేక కళాశాలను పొందే అదృష్టానికి నెల్లూరు నోచుకొనలేదు.

ఇటీవల శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు నెల్లూరుకు కనీసం ఒక పాలిటెక్నిక్‌నైనా సంపాదించుటకు కృషిచేస్తున్నారు. అక్కడే ముగ్గురు దాతలచేత మూడులక్షల రూపాయలకు వాగ్దానంగూడా తీసుకున్నారు.

కాని మొన్న గుంటూరులో విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావుగారు చేసిన ప్రకటన చూస్తే, మనకు పాలిటెక్నిక్ గూడా లేకుండా చేసే ప్రయత్నమున్నదాఅని అనుమానించవలసివస్తున్నది. గుంటూరులోగాని, నెల్లూరులోగాని ఒక పాలిటెక్నిక్‌ను స్థాపించుటకు ప్రభుత్వం సంకల్పిస్తున్నదని, 3 లక్షల రూపాయలు 25 ఎకరాలు సేకరించిన ఎడల వచ్చే సంవత్సరం దానిని గుంటూరులో నెలకొల్పుటకే తాను సహాయపడగలనని శ్రీ పట్టాభిరామారావుగారు చెప్పారు. ప్రక్కనే, 80 లక్షల వ్యయంతో గుంటూరులో ఇంజనీరింగు కళాశాల నెలకొల్పే వుద్దేశ్యమున్నదని గూడా వెల్లడించారు. ఇది అన్యాయం. ఒక యింజనీరింగు కళాశాలను నెలకొల్పుతూ, పాలిటెక్నిక్‌నుగూడా అచ్చటే పెట్టుటకు సహాయపడగలనని విద్యామంత్రి చెప్పడం కేవలం పక్షపాతంగా వుండగలదు.

శ్రీ సుబ్బారెడ్డిగారు యీ విషయాన్ని గమనించి, పాలిటెక్నిక్‌కు కావలసిన స్థలాన్నిగూడా సేకరించి, అది నెల్లూరులోనే స్థాపించుటకు ప్రభుత్వంచేత నిర్ణయం చేయించడం అవసరం.

నెల్లూరుజిల్లా దాతలకు గొడ్డుపోలేదు. కృషిచేసే వారుంటే, ధనాభావం దేనికీ ఎప్పుడూ అడ్డురాదు. కొద్దిపడకలతో ప్రారంభమైన క్షయాసుపత్రి అనతికాలంలోనే ఎంతో అభివృద్ధి చెందింది. ప్రతిసంస్థా యీ విధంగానే అభివృద్ధి చెందుతున్నది. మండల ప్రముఖులతో, ప్రజా ప్రతినిధులతో ఒక కమిటీ ఏర్పడి, యిటువంటి అభివృద్ధి కార్యాలకొరకు కృషిచేయడం ఎంతైనా అవసరంగా వుంటుంది. వైద్యవిషయాల్లో ఆసక్తిగల శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డి; విద్యావిషయాల్లో శ్రద్ధగల శ్రీ తిక్కవరపు రామరెడ్డి, ప్రభృతులు యీ కమిటీ నిర్మాణానికి, అభివృద్ధి కార్యాలకృషికి గడంగడం అవసరమని మనవిచేస్తున్నాము.

పెద్దాస్పత్రి

ఎందువల్లనోగాని, పెద్దాస్పత్రి అంటే శ్రద్ధగా చికిత్స చేయబడుతుందనే నమ్మకం ప్రజల్లో లేకుండాపోయింది. ఇది ఏ ఒక్కరిలోపమని మేము ఆరోపించలేముగాని, ప్రజాభిప్రాయంమాత్రం ఆ విధంగావున్నది. దిక్కులేనివార్లుతప్ప, ఏమాత్రం శక్తివున్నా ప్రయివేటు డాక్టర్లకొరకు ఎగబడుతున్నారు. ప్రమాదస్థితిలో పోయినా గంటలపర్యంతం చెట్లక్రింద పడివుండవలసివస్తుందని, పలుకరించే దిక్కుండదనే అభిప్రాయంగూడా గాఢంగావున్నది. ప్రజలలో యిలాంటి అపోహలుండడం హాస్పిటల్ వారికిగాని, ప్రభుత్వానికిగాని ప్రతిష్టను చేకూర్చేవిషయం గాదు.

ఇప్పుడు హాస్పిటల్లో యువకులు, వుత్సాహవంతులు, ఒక్కొక్కదానిలో ప్రత్యేక శిక్షణ అర్హతలుగల డాక్టర్లున్నారు. ఏ. డి. యం. ఓ. శ్రీ శాస్త్రిగారు శస్త్రచికిత్సలో ప్రత్యేక శిక్షణపొందినవారు. డాక్టరు కామేశ్వరరావుగారు శిశువైద్యంలో డిప్లొమావున్నవారు. ముఖంలోగల వైద్యంలో డాక్టరు రామమూర్తిగారు ప్రత్యేకశిక్షణ పొందారు. అట్లనే కంటివైద్యం మున్నగు అన్నిటికి తగిన డాక్టర్లున్నారు. కాని వీరందరి ప్రతిభ నిరుపయోగమై పోతున్నదేమో ననిపిస్తున్నది.

ఒక ఉదాహరణ చూడండి:- శిశువైద్యం చాల ముఖ్యమైనది. ఇంతవరకు అమెరికా హాస్పిటలు సూపరింటెండెంటుగా వుండిన డాక్టరు మోర్సు పిల్లలపాలిటి దేముడుగా వుండినది. బిడ్డను ఆమెకు అప్పగించిన తర్వాత నిశ్చింతగా వుండవచ్చుననే ధైర్యముండినది. కాని ఆమె వుద్యోగ విరమణచేసి అమెరికాకు పోతున్నది. ఇక నెల్లూరులో పిల్లలవైద్యానికి వేరొకరిని చూచుకోవలసి వున్నది. పెద్దాస్పత్రిలో పిల్లలవైద్యంలో డిప్లొమోపొందిన డాక్టరుంటే, వారు ఔట్‌పేషెంటు డ్యూటీకి నియమింపబడినారు. రోజూదాదాపు 300 మంది ఔట్‌పేషెంట్లనుచూచి, పిల్లలవైద్యంపట్ల శ్రద్ధచూపడం సాధ్యంగాదిపని. హాస్పిటల్లో ఒకపిల్లల వార్డువున్నదిగూడా. అందువల్ల ఆ డాక్టరును హాస్పిటల్లో వుండేవారికిగాని, బయట చికిత్స పొందేవారికిగాని, పిల్లలరోగాలకొరకు ప్రత్యేకంగా నియమిస్తే ఎంతో వుపయుక్తంగా వుంటుంది. దీనివిషయమై ఆలోచించవలసిందిగా సూపరింటెండెంటు శ్రీ శామ్యూల్ గారిని కోరుతున్నాము.

అట్లనే శ్రీ [illegible] డాక్టరు సేవను పూర్తిగా వినియోగించుకొని, ప్రభుత్వ ఆస్పత్రిలో, స్త్రీలకు డాక్టర్లవద్దకంటే ఎక్కువ ఆదరణ, సానుభూతిపూర్వకమైన సేవ, మంచి చికిత్సాసౌకర్యం లభించగలదనే అభిప్రాయాన్ని, నమ్మకాన్ని ప్రజలకు కల్గించవలెనని గూడా శామ్యూల్ గారిని కోరుతున్నాము.

వెంకటాచలం సమితి

నాలుగు మాసాలకు గూడా స్థాయిసంఘాలను సామరస్యంగా, వివాదరహితంగా ఎన్నుకోలేకపోయారు యీ సమితి సభ్యులు. 27-1-60 తేదికి పిలువబడి, ఆకస్మాత్తుగా రద్దుగావించబడిన సమావేశాన్ని మోపూరు రామరెడ్డివర్గంవారు జరిపి, తమవర్గసభ్యులతో స్థాయి సంఘాలను ఎన్నుకుంటే; 29-2-60 తేది జరిగిన సమావేశంలో మోపూరు రామరెడ్డివర్గంవారు వాకౌట్ చేసిపోగా, అధ్యక్షుడు శ్రీ రామిరెడ్డి దశరధరామరెడ్డిగారు స్థాయిసంఘాల ఎన్నికను నిర్వహించారు. అయితే వాకౌట్ చేసినవారు 22 మంది అయితే, ఎన్నికలో పాల్గొన్నవారు 27 మంది అని తెలుస్తున్నది. అధ్యక్షుని వర్గానికి చెందిన అందరూ ఓటుచేయకుండా, అధ్యక్షుడ్లే మార్కుచేయుచున్నారని, దానికి నిరసనగా మోపూరు రామరెడ్డివర్గంవారు బయటకు వెళ్లారని చెప్తున్నారు. రామరెడ్డివర్గంవారికి హైకోర్టుకుపోయే ఆలోచనగూడా వున్నట్లు తెలుస్తున్నది.

ఈ ఎన్నికలోగూడా యిరువర్గాల సభ్యులను దాచిపెట్టడం, క్యాంపులు నిర్వహించడం, ఖర్చులక్రింద వేలదబ్బు తగులబెట్టడం జరిగినట్లున్నది. సభ్యులలో నీతి నిజాయితీ నిలకడ వుండాలగాని, స్వయంగా ఓటు చేసినా, మార్కుచేయించినా - ఆపద్ధతి మంచిది గాదనేదితప్ప - యిరువర్గాల బలాలలో తేడావుండవలసిన అవసరంలేదు. సభ్యులు రెండువాళ్ళలవారైనప్పుడు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా ఒకటే! అందువల్ల యిలాంటి స్వల్పవిషయాలతో సమితిప్రయోజనాన్ని వమ్ముచేయడం ఎవ్వరికిభావ్యంగాదు. మోపూరు రామరెడ్డిగారు యిక యీ వివాదాన్ని సుహృద్భావంతో విరమించి సహకరించాలని కావలసిందిగా స్నేహభావంతో సూచిస్తున్నాము. దశరధరామరెడ్డిగారు గూడా కేవలం మెజారిటీ వున్నదని గాకుండా, అవతలివర్గంవారికిగూడా కొంత బాధ్యత కల్గించి వారి సహకారాన్ని పొందుటకు ప్రయత్నించవలసిందిగా కోరుతున్నాము.

ఈ సమితిలో వివాదాలు లేకుండా చేయవలసిన అవసరము, బాధ్యత అందరికంటె శ్రీ వంగల్లు కోదండరామరెడ్డిగారికి ఎక్కువగా వున్నది. సామరస్యానికి వారు కృషిచేయడం అవసరం.

అర్బన్ బ్యాంకు

నెల్లూరు అర్బన్ బ్యాంకును తిన్నగా కమ్యూనిస్టు శ్రీ వేములపాటి అనంతరామయ్య గారి కప్పగించి, కాంగ్రెస్ శ్రీ [illegible]టప్పయ్యగారు వైదొలగారు. గతసంవత్సరం ప్రారంభమైన యీ ప్రయత్నం, మొన్న మార్చిలో డైరక్టర్ల ఎన్నికతో పూర్తి అయింది. ...టప్పయ్య, కొట్రా అనిశెట్టయ్యగారు పోటీనుండి విరమించగా; శ్రీయుతులు ఎ... కాంతారావు, కె. వి. రమణయ్య, ... రామారావుగారలు డైరక్టర్లుగా ఎన్నికైనా...

—కొరవ 7-వ పేజీ

శ్రీ సీతారాం యాత్రా స్పెషల్ సర్వీస్

సంపూర్ణ తూర్పు—ఉత్తర—పశ్చిమదేశ యాత్ర

భూప్రదక్షిణం! 7500 మైళ్ళు!! 75 రోజులు!!! 65 క్షేత్రములు!!!!

20-4-1960 తేదీన రెండు రైలుపెట్టెలతో జగన్నాధం, కాశీ, బదరీ, కాశ్మీర్, పంచద్వారకలతో - పంచజ్యోతిర్లింగములతో 65 క్షేత్రములు దర్శనీయములు. బదరీ, కాశ్మీర్ రానుపోను బస్సుచార్జీలు - రెండుపూటలు బ్రాహ్మణ భోజనంతో సహా. టిక్కెట్టు 1-కి రూ. 400/- లు - కొద్దిసీట్లుమాత్రమే కలవు.

వివరములకు:- కె. యస్. చౌదరి, బి. ఏ., తిరుపతి—చిత్తూరుజిల్లా.

మెట్రిక్యులేషన్ - Matriculation

ఇది ఎస్. ఎస్. ఎల్. సి. కి సమానము. సులభపద్ధతులతో ట్యూషన్ చెప్పబడును. సెప్టెంబరు, మార్చి పరీక్షలకు పోదలచినవారికి మార్చి 15 తేదినుండి ప్రత్యేక తరగతుల ప్రారంభము. B. A., B. Sc., P. U. C, S. S. L. C. లకుగూడ ట్యూషన్ యివ్వబడును. Postal Tution:- మెట్రిక్యులేషన్, S. S. L. C., P. U. C. లకు మంచి పద్ధతులలో యివ్వబడును. Moderate Fees.

శ్రీ వాణీ ట్యుటోరియల్ కాలేజి,

(మంటపాలు) ఆచారివీధి—నెల్లూరు

D. Sreenivasa Rao, Director. D. Venkata Rao, M. A. Principal.

నెల్లూరు ముచ్చట్లు

(6 వ పేజీతరువాయి)

వీరందరూ అనంతరామయ్యగారి పక్షీయులు.
అందువల్ల అనంతరామయ్యగారు నిష్పోటీగా
అధ్యక్షులుగా ఎన్నికైనారు.

ఈ బ్యాంకు ఎన్నికలలో కులతత్వం
ప్రాబల్యం వహిస్తున్నదని, అభ్యుదయవాది
క్రింద చలామణి అయ్యే అనంతరామయ్య
గారుకూడా దీనికి అతీతులు కాలేకపోయా
రని, ఒక కాంగ్రెసు పుత్రరం వ్రాస్తున్నాడు.
అది వారువారం.

ఆమధ్య బ్యాంకు పరిస్థితులు బాగులేవనే
కారణంతో రద్దుకు రిజిస్ట్రారు నోటీసివ్వడం,
డైరక్టర్ల బోర్డు ప్రాధేయపడగా, దానిని ఆపి,
ఒక కో-ఆపరేటివ్ సీనియర్ ఇన్స్పెక్టరును
బ్యాంకు స్పెషలాఫీసరుగా వేసి, ఆయుడు
మాసాలు గడువివ్వడం జరిగింది. ఆ యుడు
మాసాల అనంతరం పరిస్థితిచూచి, రద్దువుత్త
ర్వును పునఃపరిశీలిస్తారని తెలుస్తున్నది.

అధ్యక్షుడుగా ఎన్నికైన అనంతరామయ్యా
గారిని అభినందిస్తూ, బ్యాంకు నిర్వహణలో
తన మన, పార్టీభేదాలకు తావివ్వకుండా
న్యాయంగా అవసరమైనవారికి సహాయపడి,
బ్యాంకు పరిస్థితిని చక్కబరచ వలసిందిగా,
కోరుతున్నాము.

కౌన్సిల్ సమావేశం

గత 20 తేది శ్రీ మహబూబ్ ఖాన్ గారి
అధ్యక్షతన జరిగిన మునిసిపల్ కౌన్సిల్
సమావేశంలో, 1960–61 బడ్జెటు ఆమో
దించబడింది. క్రొత్తసంవత్సర ఆదాయం
రూ.9,33,612లు; వ్యయం రూ.8,03,762లు.

క్రొత్తబడ్జెటులో మంచినీటి, భూగర్భ
మురుగునీటి పథకములకు 20 లక్షల 15 వేలు;
ప్రాథమిక పాఠశాలల భవన నిర్మాణానికి
90 వేలు; భిక్షుకగృహానికి 20 వేలు; పాయ
ఖానాలు, మరుగుదొడ్లు, రంగనాయకులపేట
ప్రసూతి చికిత్సాలయానికి 25 వేలు; సంత
పేట మార్కెట్ అభివృద్ధికి 60 వేలు; ప్రజా
రోగ్యంక్రింద రూ. 1,10,725 లు ముఖ్య
కేటాయింపులు.

ప్రతిపక్ష సభ్యులు ప్రతిపాదించిన సవర
ణలు వీగిపోయి, డాక్టరు రామచంద్రారెడ్డి
దంపతులు సభనుండి నిష్క్రమించడం
జరిగింది.

డాక్టరు కుమంప్ప, ఎస్ మహమ్మద్
పుష్మాకల మరణానికి సానుభూతి తెల్పుతూ
తీర్మానించబడింది.

నెల్లూరుఫోర్, శంకరాగ్రహారం, రంగ
నాయకులపేట గోపురంవీధి రైల్వే లెవల్
క్రాసింగులవద్ద ఓవర్ బ్రిడ్జిలుగాని, అండర్
బ్రిడ్జిలుగాని నిర్మించవలసిందిగా ప్రభుత్వాన్ని
కోరుతూకూడ తీర్మానించబడింది. ఈ భాగం
వ్యయాన్ని భరించుటకు కౌన్సిల్ అంగీక
రించింది.

లారీ ప్రమాదంలో యానాదిస్త్రీ మరణం

గత 28 తేది సాయంకాలం దర్గామిట్టలో
కె.వి.ఆర్. వారి లారీ ప్రమాదవశాత్తు రోడ్డు
ప్రక్కనున్న గుడిసె గోడకు ఢ్యాకొట్టగా
గుడిసెలో వంటచేసుకుంటుండిన పటారి
చెంచమ్మ అను 40 ఏండ్ల స్త్రీ గోడక్రింద
పడి దెబ్బలుతగిలి ఆ రాత్రే హాస్పిటల్లో
మరణించింది. లారీడ్రైవరు అరెస్టుచేయబడి,
జామీనుమీద విడుదల చేయబడ్డాడట.

రంగడి తిరునాళ్లు

శ్రీ తల్పగిరి రంగనాథస్వామి బ్రహ్మో
త్సవాలు రేపు 8 తేది ప్రారంభమౌతున్నవి.
13 తేది బంగారు గరుడసేవ, 14 తేది
కళ్యాణోత్సవం, 15 తేది రథోత్సవం.

పారిశ్రామిక విద్యాలయం

శ్రీ కస్తూరిదేవి పారిశ్రామిక విద్యాల
యంలో 1–4–60 నుండి ఎనిమిదవ తరగతి
పరిభక్త్యపరీక్షకు ప్రత్యేక తరగతి ప్రారం
భిస్తున్నామని, శిక్షణకాలం 2 సంవత్సరా
లని, 20 సంవత్సరాలకు పైబడిన స్త్రీలకు
ప్రవేశమని, వుచిత భోజనవసతులు వుంట
వని, దరఖాస్తులు 15–3–60 లోగా పంపు
కోవలెనని కూపకంటెండెంటు కస్తూరి పి.
వసుంధరగారు తెలియజేస్తున్నారు.

నెల్లూరు బజారు

పాత మొలగొలుకులు	పుట్టి	385– 0–0
క్రొత్తవి	,,	332– 0–0
నం॥పాతబియ్యం	166 సా॥	50– 0–0
క్రొత్తబియ్యం	,,	44– 0–0

భావతరంగాలు

(రెండవ పేజీ తరువాయి)

ఆంధ్రలో పార్టీలుమారడం రైల్వరాక
పోకలవలె నిత్యనైమిత్తిక కార్యక్రమమై
పోయింది. రాజకీయ పక్షాలు గొట్టడం,
పార్టీలుమారడం ఆంధ్రకాంగ్రెస్ వాదులకు
చేతనైనంతగా యింకెవ్వరికీ చేతయినట్లులేదు.

డాక్టరు చెన్నారెడ్డి ప్రభృతులు
కాంగ్రెస్ నుండి బయటకువచ్చి తదమూడు
మాసాలైంది. యీలోగా మూడుపార్టీల
రుచిచూచి, తిరుగా కాంగ్రెస్ లో ప్రవేశిం
చారు. వీరు ముందు కాంగ్రెస్ నుండి ఎందుకు
బయటకువచ్చారో, డెమొక్రటిక్ పార్టీ నెం
దుకు ఏర్పరచారో, పోపలిస్టు డెమొక్రటిక్
పార్టీలో ఎందుకు ప్రవేశించారో, దానిని
వదలినపిమ్మట కాంగ్రెస్ లో చేరకుండా
స్వతంత్రపార్టీలో ఎందుకుచేరారో పూహా
తీతం. ఆశయాదర్శాలలో విభేదించకుంటే
వీరు కాంగ్రెస్ ను వీడవలసిన అవసరం
వుండేదికాదు; అట్లనే స్వతంత్రపార్టీ విధా
నాలు గిట్టకుంటే నిన్నమొన్న అందులో చేరి
వుండేవారుకాదు. ఆశయాలు, విధానాలు
యీ మార్పులకు కారణంగాకుండ
పదవీకాంక్ష, అవకాశవాదం, వ్యక్తిగత
ఈర్ష్యాసూయలు కారణమైతే, డాక్టరు
చెన్నారెడ్డి – ఓబులరెడ్డిగారల యీ
పార్టీమార్పులకు యిది కడసారి కాబో
దని భావించవచ్చు.

*

శ్రీ నీలం సంజీవరెడ్డిగారి మంత్రాంగం
పోయి, అల్లూరు సత్యనారాయణరాజు–పిడ
తల రంగారెడ్డిగారల పలుకుబడికి లోబడిన
మంత్రివర్గం రావడం మినహా–డాక్టరు చెన్నా
రెడ్డి ప్రభృతులు సంవత్సరక్రితం తాము విడి
పోవుటకు, ఏ పరిస్థితులు కారణంగా చెప్పా
న్నారో, ఆ పరిస్థితుల్లో వచ్చిన మార్పేమీ
కనబడదు.

సంజీవరెడ్డిగారు తన వ్యతిరేకులపట్ల అను
చితమైన వైఖరినే అవలంభించారు. తగసా
ధింపు తత్వంతో వారు కాంగ్రెస్ లో నిల్చే
అవకాశం లేకుండా చేశారు. కాని నేనికి
సంజీవరెడ్డిగారొక్కరే కారకులా? సత్య
నారాయణరాజు, పిడతల రంగారెడ్డి ప్రభృ
తులకు యిందులో భాగంలేదా? మొన్న
నాయకత్వ ఎన్నికలో సంజీవరెడ్డిగారిని
నిస్సహాయుణ్ణిచేసిన సత్యనారాయణరాజు–
రంగారెడ్డిగారల ముఠాతత్వం, అధికార
కాంక్ష, రాజకీయ చతురత చూచినపుడు;
సంజీవరెడ్డిగారి హయాంలోకూడా, పేరు
వారిదే అయినా, రాజకీయముఠా చదరంగం
నడిపింది వీరేనేమోనని పిస్తుంది. అందువల్ల
సంజీవరెడ్డిగారు రాష్ట్ర రాజకీయాలనుండి
నిష్క్రమించి వుండవచ్చుగాని, ఆ తత్వం
మాత్రం కాంగ్రెస్ పార్టీనుండి పైకి అగ
లేదనేది–భవిష్యత్తులో తేటతెల్లంగా రుజు
వయితే తప్ప – చెప్పవలసి వుంటుంది. ఇది
డాక్టరు చెన్నారెడ్డి ప్రభృతులకు తెలియ
కుండా చేరారా? నమ్మలేము. పదవీవ్యామో
హమే వీరిప్రతాన్ని చెదగొట్టి వుంటుందంటే
నమ్మకుండా వుండలేము.

*

డాక్టరు చెన్నారెడ్డి నిజాయితీగల, నిల
కడగల, పట్టుదలగల రాజకీయవాది అని
యిటీవలివరకు ఒక భ్రమవుండేది. స్వతంత్ర
పార్టీనుండి బయటకి వచ్చినందుకు వారిని
మేము నిందించడంలేదు. వారి అభిప్రాయా
లకు, స్వతంత్ర పార్టీ ఆశయాలకు –
ముఖ్యంగా భూసంస్కరణలకు సంబంధించి–
భిన్నంగా వుండినవి. అలాంటప్పుడు – పదవీ
వ్యామోహంతో కాకుంటే – వారు కాంగ్రె
సును వీడివుండకూడదు. ఒకవేళ వీడివుండినా
స్వతంత్రపార్టీలో చేరివుండకూడదు. ఆశ
యాలుగిట్టినా, కాంగ్రెస్ లోని యితర పరి
స్థితులు దుర్భరంగా వున్నవని భావించి
బయటపడినపుడు, తిరుగా అందులో చేరి
వుండగూడదు. చెన్నారెడ్డిగారిలోటి విద్యా
ధికుడు, యువకుడు, ప్రపంచం తిరిగినవ్యక్తి
యింతటి పదవీవ్యామోహ రాజకీయాలకు
లోనుగావడం జాగుప్సాకరమైన విషయం.

*

శ్రీ కందుల ఓబులరెడ్డిగారి రాజకీయాలు
యిటీవల ఆయోమయంగా వుంటున్నవి.
కర్నూలులో అరుమాసాల మంత్రిత్వాన్ని
స్వీకరించేటప్పుడు వారు చెప్పుకున్నది యదా
ర్థమేమోననిపిస్తున్నది. సంజీవరెడ్డిగారు
రాష్ట్రకాంగ్రెస్ లోగాని, రాష్ట్రమంత్రి
వర్గంలోగాని వుంటే తానుబయటవుంటానని,
వారు బయటవుంటే తాను లోపలవుంటానని
వారప్పుడుచెప్పారు. దానినిప్పుడు రుజువు
చేశారు. వీరు యిస్థిరంగా ఏ పార్టీలోనూ
వుండలేరని, నిలకడైనమార్గాన్ని అనుసరించ
లేరని తేలిపోయింది. అసలు వీరికి రాజకీయా
లంటేనే ఒకప్పుడు విసుగుజనిస్తుంది. అతి
తీస్టాకరమైన యీ మార్పులకంటే రాజకీయ
జీవితాన్ని విరమించడమే వారికి, రాష్ట్రానికి
మంచిదిగదా!

*

అనుక్షణం జరుగుతున్న యీ మార్పులు
రాజకీయాలలో, ముఖ్యంగా వీటికి ప్రోత్సా
హము, ఆశ్రయము యిస్తున్న కాంగ్రెస్ లో
అనారోగ్యకర వాతావరణాన్ని సృష్టిస్తు
న్నవి. కాంగ్రెస్ అన్నా, కాంగ్రెస్ క్రమ
శిక్షణన్నా గడ్డిపరకకున్న విలువకూడా
లేకుండాపోయింది. పార్టీక్రమశిక్షణకు కట్టు
బడని వారిని, సంస్థను ప్రతిభక్షాలకంటే
నీచంగా దూషించినవారిని చేర్చుకోవడంవల్ల,
తాత్కాలికంగా సంఖ్యాబలం పెరిగవచ్చు
గాని, ముమ్ముందు దానివల్ల కాంగ్రెస్ కు
తీరనినష్టం చేకూరగలదు. క్షణక్షణం పార్టీలు
మార్చే అవకాశవాదులకంటే, కాంగ్రెసే
అవకాశవాదసంస్థ అవుతున్నదనే అభిప్రాయం
ఏర్పడుతున్నది. ప్రజలదృష్టిలో చేరేవారి
కంటే, చేర్చుకునేవారిదే తప్పుగా కనబడు
తున్నది.

అన్ని పార్టీలలోని అసంతృప్తి పరులకు
ఆశ్రయమిచ్చి మహోజ్వల భవిష్యత్తును
వుంటగలుపుకొని ప్రజాసోషలిస్టుపార్టీ నేటి
పతనావస్థను చేరుకున్నది. నిలకడలేనివారికీ,
అవకాశవాదులకీ, ఆశయాలలో విధా
నాలలో భిన్నమార్గాలవలంబించేవారికి
నిలయమౌతున్న కాంగ్రెస్ సంస్థ పరిస్థితి రేపు
అంతకంటే భిన్నంగా వుండబోదు. ఈ
దృష్టితో నేడు చెన్నారెడ్డి–ఓబులరెడ్డి ప్రభృ
తుల పునఃప్రవేశానికి సంతోషించేవారితో
మేము పాలుపంచుకోలేక పోతున్నాము.
కాంగ్రెస్ నేటిస్థితిలోనైనా మేలుకొనకపోతే
దాని 'తెగిపోయిన గాలిపటాలకు' ఆశ్రయ
మిచ్చే, ప్రోత్సాహమిచ్చే పద్ధతికి స్వస్తి
చెప్పక తప్పదు. —శ్రీరా.

పంచాంగం

అబ్దసంధి

మార్చి 20 తేదీ ఫాల్గుణ బహుళ అష్టమీ
ఆదివారంమొదలు, ఏప్రిల్ 3 తేదీ చైత్ర
శుద్ధ సప్తమీ ఆదివారంవరకు సంవత్సరసంధి.
శుభకార్యములు చేయరాదు.

ముహూర్తములు

మార్చి 6, 9, 11 తేదీలు ముహూర్తపు
దినాలు.

మార్చి తిధులు

5	శని	అష్టమి	తె 5– 9 గం. వ.
6	ఆది	నవమి	పూర్తి.
7	సోమ	నవమి	ఉ 7– 5 గం. వ.
8	మంగళ	దశమి	ఉ 8–55 గం. వ.
9	బుధ	ఏకాదశి	ఉ 10–37 గం. వ.
10	గురు	ద్వాదశి	మ 12– 0 గం. వ.
11	శుక్ర	త్రయోదశి	మ 1– 3 గం. వ.

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి

త్వరలో
"నిర్మల"
కాఫీబార్
ప్రారంభం!
మా అంగడి మిద్దెపైననే

* * *

వక్కపొడిరేట్లలో కొద్దిమార్పులు

స్పెషల్ వక్కపొడి వీశ రూ.	13–00
స్పెషల్ కాఫీపొడి పౌను	3–50
ప్లాంటేషన్ కాఫీపొడి పౌను	3–25
హోటల్ బ్లెండెడ్ కాఫీపొడి పౌ॥	3–25

వ్యాపారస్తులకు మంచికమిషన్
అన్నిరకములైన
ఫాన్సీసామానులు దొరకును.
నిర్మల కాఫీ వర్క్సు
ట్రంకురోడ్డు—నెల్లూరు

Wanted Surveyers

For Nellore Municipality

* * *

Applications from the qualified candidates (Qualifications prescribed in G. O. Ms. No. 2597, L. A., dated 2-11-59) are invited for temporary appointment of 4 Surveyers in the scale of pay of Rs. 70—115 before 15-3-60. Application form can be had from the undersigned on payment of Rs 1/- into the Municipal Treasury.

—K. L KANTA RAO,
Commissioner.

★★★ ఇతర జిల్లాలు ★★★

(4-వ పేజీ తరువాయి)

73 పూరిళ్ళు కాలిపోయినవి. సుమారు పది లక్షల రూపాయల విలువగల ఆస్తి నష్టమయ్యిందని అంచనా. ప్రాణనష్టమేమీ లేదు. స్థానిక అగ్నిమాపకదళంవారు, మంటలను చల్లార్చడానికి ఆయుదుగంటలు పట్టింది. అగ్నిమాపకదళాధిపతి శ్రీ డి. డేవిడ్ ఎక్కువ శ్రద్ధ తీసుకున్నారు. విజయవాడ సబ్‌కలెక్టర్ శ్రీ రమేష్‌గ్రోవర్, తాసిల్దారు శ్రీ జి. వెంకటేశ్వరరావుగారలు, అగ్నిబాధితులకు తగిన తాత్కాలిక వసతులు కల్పించుటకై కృషి చేస్తున్నారు.

* * *

హైదరాబాద్ – సికిందరాబాద్ జంట నగరాల తర్వాత, ఆంధ్రప్రదేశ్‌లో పెద్ద పట్టణమైన విజయవాడలో అన్నివసతులు గల ఆస్పత్రి నెలకొల్పదలచే సందర్భంలో, ఆరోగ్య, వైద్యశాఖల మంత్రి శ్రీ పి. వి. జి. రాజుగారు, ఆస్పత్రిస్థలం చూడడానికి విజయవాడకు వచ్చారు. విద్యాధరపురం, సత్యనారాయణపురం, లోగడ శంకుస్థాపన జరిగిన స్థలం, కానూరుప్రాంతం, గుణదల ప్రాంతం—మొత్తం అయిదు స్థలాలను పరిశీలించారు.

ఆ సందర్భంలో విజయవాడ మెడికల్ అసోసియేషన్‌వారు ఆరోగ్యశాఖా మంత్రిని సన్మానించారు. వైద్యసంఘం అధ్యక్షులు డాక్టర్ టి. హెచ్. వి. విశ్వనాథంగారు స్వాగతమిచ్చారు. ప్రధాన కార్యదర్శి డాక్టర్ యస్. హనుమంతరావు మెమొరాండం సమర్పించారు. వారి విజ్ఞప్తికి మంత్రి శ్రీ పి. వి. జి. రాజుగారు సమాధానమిస్తూ, యిక్కడ ఆస్పత్రికి ఆరు నెలలలోగా నిర్ణయం చేస్తామనీ, పెద్దఆస్పత్రికి స్థలనిర్ణయం జరిగిన తర్వాత ప్రస్తుత ఆస్పత్రిని ప్రసూతి—శిశు చికిత్సాలయంగా ప్రత్యేకించ దలచామనీ, యీలోగా యిదే ఆస్పత్రిలో 100 పడకలు ఏర్పాటు చెయ్యాలని నిర్ణయించామనీ, ఒక నెల లోపల పని ప్రారంభిస్తామని చెప్పారు. డాక్టర్ టి. హెచ్. వి. భోగిరాజు వందన సమర్పణం చేశారు.

* * *

మార్చి 1 తేది నుండి కృష్ణజిల్లాలో మరి కొన్ని బస్సుమార్గాలు, రవాణాల జాతీయ కరణ పథకంక్రిందకు తీసుకోబడినవి. గుడివాడ – పామర్రు బస్సుమార్గంలో పామర్రు నుండి అయ్యంకి మీదుగా భట్లపెనుమర్రు వరకు; విజయవాడ – గొడవర్రు మార్గంలో గొడవర్రు నుండి రొయ్యూరు వరకు; గుడివాడ—అవనిగడ్డ మార్గంలో అవనిగడ్డనుండి కోడూరువరకు; గుడివాడ—గురజ మార్గంలో గురజనుండి చిన్నకోటవరకు; విజయవాడ – కోడాలి—మచిలీపట్టణ మార్గంలో కోడాలి నుండి ఘంటసాలవరకు, ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా కార్పొరేషన్‌వారు క్రొత్తగా బస్సులను నడుపుతారు.

గుంటూరు 'ఓవర్‌బ్రిడ్జి' ప్రారంభోత్సవం

గత 28 తేది గుంటూరు రైల్వే 'ఓవర్ బ్రిడ్జి'కి రాష్ట్ర పబ్లిక్ వర్క్సుశాఖామంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ప్రారంభోత్సవం జరిపారు. ఈ బ్రిడ్జికి కీ. శే. దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులు పేరు పెట్టారు.

పూర్వం రైల్వేశాఖవారు, బందరు, విజయవాడ, గుంటూరులమీదుగా హుబ్లీకి రైల్వేలైను వేసినప్పుడు, స్టేషనుకు 100 గజాలదూరంలో రైల్వేగేటు పెట్టుటతో, గేటుకు దక్షిణపుతట్టు ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, కళాశాలలు, పెద్ద బజారులున్నందున, అక్కడకు స్త్రీలు, ఆఫీసు సిబ్బంది కళాశాల విద్యార్థులు ప్రతిదినం, రద్దీసమయంలో, గేటువద్ద యిరవై ముప్పయి నిముషాలు వేచివుండటంతో, కాలం వృథా అయి, సరైనవేళకు కార్యాలయాలకు, కళాశాలలకు చేరలేకపోతూ యిబ్బందిపడేవారు. గేటు చాలాసేపు మూయబడటంవలన, కొంతమంది స్త్రీలు రిక్షాల్లోనే ప్రసవించిన సందర్భాలుకూడ లేకపోలేదు. ఇప్పుడా యిబ్బంది తప్పిపోయింది. గుంటూరు పురపాలకసంఘం, కాపనసభ్యులు, పార్లమెంటు సభ్యులు యీ బ్రిడ్జికట్టాలని చాలాకాలంగా చేసిన ఆందోళనఫలితమే నేటి యీ "ఓవర్ బ్రిడ్జి" ఈ వంతెనకు 4-11-58 తేది అప్పటి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి శంకుస్థాపన చేశారు.

పదిలక్షల రూపాయలతో యీ బ్రిడ్జి నిర్మాణమయింది. ఈ వంతెన పొడవు 1300 అడుగులు, వెడల్పు 246 అడుగులు. వంతెన స్లోపు 1 అడుగునుండి 35 అడుగులవరకు వుంటుంది. రోడ్డు కిరుప్రక్కల ప్రజలు నడవడానికి ఆరడుగుల కాలిబాట వేశారు. వంతెనకు ఆనుకొని యిరుప్రక్కల 22 అడుగుల వెడల్పుగల రెండు సర్వీసురోడ్లు వేశారు. వంతెనను విద్యుద్దీపాలతో అలంకరించారు. ఈ ఓవర్ బ్రిడ్జి నిర్మాణంతో గుంటూరు పట్టణానికి క్రొత్తశోభవచ్చింది.

ఒంగోలు మంచినీటిపథకం

గత 23 తేది ఒంగోలు మంచినీటి సరఫరా పథకానికి, పరిశ్రమల, మున్సిపాలిటీల మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారు శంకుస్థాపన చేశారు. ఈ పథకం మూడవ ప్రణాళికలో చేర్చబడి వుండగా, ఒంగోలు ప్రజల యిబ్బందిని గమనించి, యిప్పుడే మంజూరు చేసినందుకు శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారికి ధన్యవాదములర్పించ వలసివుందని చెప్తూ, ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు, కొండవీటి రిజర్వాయరుకు శంకుస్థాపన చేశారు.

ఒంగోలుకు 11 మైళ్ల దూరంలో వెలంపల్లి వద్దగల గుండ్లకమ్మ నదిసమీపమున నీటి సప్లయి పథక సంబంధమైన యంత్రస్థాపనకు బావుల నిర్మాణానికి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారు శంకుస్థాపన జరిపారు. సభకు జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ మేదూరి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.

ఒంగోలు మంచినీటి పథకానికి రాష్ట్ర ప్రభుత్వం రు. 30 లక్షలు అప్పు మంజూరు చేసింది. ఈ అప్పు తీర్చడానికి, అధికంగా పన్నులు చెల్లించమని ఒంగోలు ప్రజలను శ్రీ సుబ్బారెడ్డి కోరారు.

ఈ సందర్భంలో, తమ నీటి ఎద్దడిని తీర్చ కృషిచేసిన భగీరథులు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారలను ఒంగోలు పౌరులు ఆఖండంగా సన్మానించారు. వైరాంటాకీసులో జరిగిన పౌరసన్మానసభకు వేలాదిగా ప్రజలు విచ్చేశారు. ప్రజల ఆనందాతిశయాలకు మేరలేదు. పట్టణ కాంగ్రెసు, మున్సిపాలిటీ, యితర సంస్థలు మంత్రులకు సన్మానపత్రాలు సమర్పించారు. మంత్రులు సముచితంగా సమాధానం చెప్పారు.

* * *

అక్కడక్కడ కట్టడాలద్వారా గుండ్లకమ్మ వరద బాధానివారణకు అవకాశాలను సూచించవలసినదిగా శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి ఇంజనీర్లను ఆదేశిస్తూ, గుండ్లకమ్మ పథకం ద్వారా ఒంగోలు పరిసర గ్రామాలకు నీరు సప్లయి చేయడానికిగల అవకాశాలను పరిశీలించి త్వరలో నివేదికను పంపాలనికూడా కోరారు.

డాక్టరులవివాద కోర్టుఆక్షేపణ

ఒక రైటింగులో తీవ్రంగా గాయపడిన అప్పన్నకు, అతనిని ఆస్పత్రిలో చేర్చిన 12 గంటల తర్వాతకూడా చికిత్సచేయకపోయినందుకు, అతనివద్ద మరణవాఙ్మూలం సేకరించనందుకు, శ్రీకాకుళంజిల్లా అసిస్టెంటు సెషన్సుజడ్జి శ్రీ సి. స్వామినాథరెడ్డి, ఆ ఆస్పత్రి డాక్టర్ల వైఖరిని తీవ్రంగా గర్హించారు. ఈ రైటింగుకేసులో తీర్పుయిస్తూ, ఆ యిద్దరుడాక్టర్లు ఎవరు పనిచేయబడితో తేలంగిపోయి, ఆస్పత్రిలో చేర్చుకుంటూ, గాయపడ్డ అప్పన్నను చికిత్సచేయలేదనీ, యిది "చాలా అసాధారణమైన" విషయమనీ, ఆగొడ్డవలపై చర్యతీసుకోవలసిందిగా, రాష్ట్ర వైద్యశాఖ డైరెక్టరును, జడ్జి శ్రీ స్వామినాథరెడ్డిగారు కోరారు.

మన ఆస్పత్రుల వైద్యవిధానం ప్రభుత్వ దృష్టికి తెచ్చిన శ్రీకాకుళంజిల్లా అసిస్టెంట్ జడ్జి శ్రీ స్వామినాథరెడ్డి అభినందనీయుడు.

మందసా అగ్నిప్రమాదం

శ్రీకాకుళంజిల్లాలోని మందసాపట్టణం గత 26 తేది అగ్నిప్రమాదానికి గురయి నేలమట్టమైనది. పలుగురు స్త్రీలు, ఆయిదు పశువులు, వేయి యిండ్లు అగ్నికి ఆహుతైనవి. 5000 మంది ప్రజలు నిర్వాసులయ్యారు. రు. 3 లక్షలకుపైగా ఆస్తినష్టంసంభవించిందట.

మందసాపట్టణం దగ్గరైపోయింటే సమీపంలోవున్న ఇచ్ఛాపురం అగ్నిమాపకదళం అధికారులు, మందసా ఒరిస్సాకుచెందినది కాదు కాబట్టి అగ్నిమాపకయంత్రాలను పంపడానికి వీలులేదన్నారట! ఇది రోము నగరం తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేలు వాయిస్తుండిన చందముగావుంది.

★★ పల్లెలు ★★


(5-వ పేజీ తరువాయి)

జయప్రదంగా జరిపారు. జిల్లా మునసబు శ్రీ యం. రామమూర్తిరాజుగారు పుత్సవాలను ప్రారంభించారు. 'విమర్శకాగ్రేసర' దీపాల పిచ్చయ్యశాస్త్రి, శ్రీ మోచర్ల రామకృష్ణయ్య, శ్రీ నేలనూతల శ్రీకృష్ణమూర్తిగారలు సారస్వతోపన్యాసములు చేశారు. విద్యార్థులు బంగారుసంకెళ్లు, రాడీతల్లన్న, పిట్టలోరు అను సాంఘిక నాటికలను; శిశుపాలవధ (పౌరాణికము), పూజారి (హిందీ), ఉమాపరిణయము (సంస్కృతము) నాటకములనుకూడ రమ్యంగా ప్రదర్శించారు. హైస్కూలు సీనియర్ అసిస్టెంటు శ్రీ వై. రాధాకృష్ణశర్మ 'రామదాసు' పైలుసన్ని వేశాన్ని అద్భుతంగా నటించారు. 20 తేది సాయంత్రం జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఏ. రాజగోపాలరావుగారి అధ్యక్షతన నెల్లూరుమండల ప్రముఖకవులను దీపాల పిచ్చయ్యశాస్త్రి, మోచర్ల రామకృష్ణకవిగార్లకు కవిపూజ జరిపారు. విద్యార్థులు సభాధ్యక్షులను, మహాకవులను, పూలజల్లులతో, కర్పూరహారతులతో, మంగళగీతములతో సభాసీనులను చేశారు. విద్యార్థినాయకుడు యస్. శ్రీరాములుగారు విద్యార్థుల పక్షమున కవిపండితులిరువురికి సన్మానపత్రములను, చందన, తాంబూల, నూతనవస్త్రములను సమర్పించి, వారుచేస్తున్న సారస్వతసేవకు జోహారులర్పించారు. మహాకవులిరువురు సన్మానమునకు కృతజ్ఞత చెల్లిస్తూ, విద్యార్థులను, పాఠశాలను ఆశీర్వదించారు. సభాధ్యక్షులు విద్యార్థులొనర్చిన కవిపూజను శ్లాఘించారు. పోటీలలో గెలుపొందిన బాలబాలికలకు బహుమతులు హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ వై. కోదండరామయ్యగారు బహుమతులు పంచారు. నాటక ప్రదర్శనలో 'బంగారు సంకెళ్లు' ఉత్తమ ప్రదర్శనంగాను, అందు రామపాత్రధారి జె. వి. సుబ్బారావు ఉత్తమ నటుడుగాను నిర్ణయించబడి బహూకరింపబడ్డారు. బాలికల 'రాధలీల' నృత్యం విశేషంగా వుండినది. —ఓ. వి.

విశ్వనాథపురం పురాణం

నూడూరు తాలూకా విశ్వనాథపురం అగ్రహారంలో శ్రీ మద్దులపల్లి వెంకటేశ్వరశర్మగారు మాఘపురాణమును ఇటీవల సవరించి జనరంజకంగా చెప్పి, భక్తకోటికి పరమానందం కలుగజేశారు. —తోట పిచ్చయ్య.

కవిరాజ్ యమ్. యమ్. సేనగారి
— వాసకారిష్టము —
దగ్గు, జలుబు, దీర్ఘకాల రొమ్ముపడిసెము, క్షయవలోకపడిసెములకు, నెమోనియా, ప్లూరసీ వగైరా వ్యాధులనుండి కోల్కొనుటకు శీఘ్రగుణ మేరుగుమనివ్వగల విచిత్రమైన ఔషధము. మా స్టాకిస్టులవద్ద లభించును.





దీర్ఘకాలమన్నికకు
మృదువైనవ్రాతకు
పూర్ణాపెన్
పూర్ణా ఇండస్ట్రీస్
గాంధీనగరం. విజయవాడ.2.

★ ఇదీ లోకవృత్తం ★

(3.వ పేజీ తరువాయి)

కోవడానికి చైనావారు ప్రయత్నించారు; 1958లో టిటో విడిపడినప్పుడు, ఆమార్గాన్ని విమర్శిస్తూ చైనావారు ముందుకువచ్చారు; కడకు 1960 లో తమకే హితబోధ చేయడానికి రష్యన్లు రావలసివచ్చింది. కాలచక్రం అట్లా గిర్రున తిరిగివచ్చింది.

ఆసియా అంతటా చైనావారి మూలాన—ముఖ్యంగా ఆగ్నేయాసియాలో — చైనావారి పిచ్చిపోకడలమూలాన బాధాగాడవ కలిగింది. సర్దుబాటు చేయడానికి కృశ్చేవ్ స్పెషల్ యాత్ర అవసరమైంది.

ఇండియా, బర్మా, ఇండోనేషియా దేశాలతో కమ్యూనిస్టు రాజ్యాలకట్ల స్నేహం, సద్భావం అత్యధికంగా వికసించినవి. చైనా సరిహద్దుల వద్ద తగాదాలో, అంతకుపూర్వం టిబెట్ కాండలో, కథ అడ్డంతిరిగింది. ఈ 'అపచారం' వలన కలిగిన పరిస్థితిని సవరించడమే ప్రస్తుతం తన కర్తవ్యంగా కృశ్చేవ్ పరిగణిస్తున్నారు.

◆ ◆ ◆

డీగాలే ఆల్జీరియా పాలసీ ఫలించేట్లున్నది. ఇటీవల ఆ ప్రాంతపు శ్వేతముఖులు విజృంభించి, అణచివేయబడడంవలన, ఆల్జీరియన్లకు ఫ్రెంచిప్రభుత్వంమీద కొంత నమ్మకం కుదిరింది. లోగా తమ నాయకులున్న జైళ్లకే శ్వేతముఖుల నాయకులు పంపబడినారు. శ్వేతముఖుల ఆధిక్యం అపేక్షాభావం కొంత నశించింది.

దీని ఫలితంగా ఆల్జీరియా తిరుగుబాటుదారుల ముఠాలలో సంచలనం కలిగింది. వీరిలో ముఖ్యులైనవారిప్పుడు ఈజిప్టులోగాక టునీషియాలో వుంటున్నారు. ఈజిప్టు (నజర్ రాజ్యం) వారు ఫ్రెంచిరాజ్యంపట్ల విపరీతమైన ద్వేషాన్ని వెళ్ళగక్కుతారు. టునీషియన్లు ఫ్రెంచివారితో ఆఫ్రికా సమస్యలపై గట్టిగా పోరాడుతారుగాని వారికి ఫ్రెంచివారంటే కక్షలేదు. వీరిసహభావంద్వారా ఆల్జీరియా విప్లవ సమితినాయకులు విపరీతపు ధోరణివదలి వాస్తవికంగా ఆలోచిస్తున్నారని తెలుస్తున్నది.

ఫ్రెంచిప్రభుత్వం ఆల్జీరియాకు సంపూర్ణ స్వయం నిర్ణయాధికారం యిచ్చేమాట స్థిరమైనందుకు ఆల్జీరియా విప్లవసమితికి కొంత తృప్తి కలిగిందని వినికిడి. అందువలన, ఆల్జీరియా రాజకీయస్థావరం సమ్మంధం టా వుంటుందనే వివాదంలోకి దిగబడులు, సత్వరంగా స్వయంనిర్ణయాధికారాన్ని ఆల్జీరియన్లు చలాయించేటట్టు చేయడం తమకర్తవ్యంగదా అని వారాలోచిస్తున్నారని తెలుస్తున్నది.

◆ ◆ ◆

తునీషియా అంటే జ్ఞాపకంవచ్చింది; ఆ సీమకు స్వాతంత్ర్యాన్ని సాగించే హబీబ్ భాయ్ వెనకటి ఆఫ్ఘనిస్తానపు అమనుల్లా అవుతాడో లేక టర్కీస్తానపు (టర్కీ) కెమల్ పాషా అవుతాడో తెలియదు. దేశాన్ని ఆధునిక ప్రపంచంలో శీఘ్రం కల్పవలెనని హబీబ్ తాపత్రయం.

పర్దా తొలగించబడినది. వివాహం—విడాకుల చట్టాలలో సవినమార్గాన సంస్కరణలు జరిగినవి.

ఇప్పుడు రంజాన్ (రమాదాన్) పండుగను సంస్కరించడానికి పూనుకున్నాడు. అన్ని రోజులు ఒక్కప్రొద్దువుండడం, ఇంకా ఆ నిషిద్ధాల కేపాంసింసించే కార్యక్రమం చేయడం అవసరంలేదని, దేశంయొక్క ప్రగతికి అదంతా అననుకూలమని హబీబ్ అభిప్రాయం. ఆకలిదప్పులను కొంతవరకు తక్కువగా, సౌమ్యంగా, స్పష్టంగా జరుపుకోవడం మంచిదని ఆయనభావం. శక్తిని సమకూర్చుమని దేశంకోసం వినియోగించమంటాడాయన.

ఆయన బోధనిస్సారా: 'మహమ్మద్ మక్కా వెళ్తున్నాడు; అది దండయాత్ర. దారిలో రంజాన్ వచ్చింది. అప్పుడు సైనికులకు ప్రవక్త ఏమని హెచ్చరించాడో ఎరుగుదురా? ఉపవాసం మానండి, శత్రువు నెదిరించడానికి మీకెక్కువశక్తి కలుగుతుంది. మనకు అదే ఆదర్శం.'

అమనుల్లా ఆఫ్ఘనిస్తానాన్ని ఇంతకంటె మందంగానే సంస్కరించ బూనుకున్నాడు. అతిడి స్వాతంత్ర్య వితానం సహించలేని ఆంగ్లేయులు స్థానికంగా మూర్ఖాతి మూర్ఖులను లేవదీసి, జనాన్ని పెరికంతులు కేయించి, అతడిని పదభ్రష్టుణ్ణి చేశారు. ఈ స్వాతంత్ర్యభావం, సంఘసంస్కరణాభిలాష—రెండూ అమనుల్లా అపరాధాలైనవి.

టర్కీ యూరోప్ సంస్కారాన్ని పొందిన దేశంగనుక కెమల్ పాషా సంస్కరణలు గడ్డకట్టినవి ఆంగ్లేయు లడ్డంకూడా తిప్పలు పెట్టినారుగాని, ఆయనపట్ల వారి ఆటలు సాగలేదు.

హబీబ్ భాయ్ టునీషియాలో పెట్టుకపోగల్గిన స్థితిలోనే వున్నాడు; ఐనా మూర్ఖుల మాధ్యంలో, జనంయొక్క ఛాందసం జాగ్రత్తగా కనిపెట్టి నడుచుకోవలసిన సంగతులు. నజర్ (ఈజిప్టు నియంత)—హబీబులకు గిట్టదు. ఐనా, హబీబ్ సంఘసంస్కారాన్ని అడ్డుకునే శక్తులను నజర్ ప్రోత్సహించడని తలంచవచ్చును. వెలుపలినుంచి హబీబుమీద కత్తిగట్టేశక్తి మరొకటి లేదు. అందువలన హబీబ్ మార్గం కొంత సుగమం కావచ్చును.

—

ఆంధ్ర శాసన సభ

(4వ పేజీ తరువాయి)

కేంద్రం చిన్న చూపు చూస్తున్నదని శాసనసభ్యులు విమర్శించారు. ఈ అభిప్రాయాన్ని అంతకుముందే పరిశ్రమలమంత్రికూడ వ్యక్తం చేసివున్నారు.

రాయలసీమ ప్రాంతంలో కరువుపరిస్థితులున్నాయని, కాని దీనిప్రసక్తి బడ్జెట్‌లో లేక పోవడాన్ని స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ రాజగోపాలనాయుడు విమర్శించారు. తెలంగాణపట్ల పక్షపాతం జూపుతున్నారని శ్రీ వందేమాతరం రామచంద్రరావు విమర్శించారు.

గుంటూరుకు యూనివర్శిటీ

గుంటూరులో కళాశాలలు, ఇతర విద్యాసంస్థలు ఎక్కువగా వున్నందున, ప్రత్యేకంగా గుంటూరు జిల్లాకు ఒక్క విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య విజ్ఞప్తిచేశారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టుస్థలం—విజయపురిలో నాగార్జునుని పేర విశ్వవిద్యాలయం ఏర్పాటుచేయాలనే ఆలోచన మాజీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి గారికుండినది. ఇది సముద్ర్రసదగ్గర సూచనే.

సహకారవ్యవసాయం నిష్ప్రయోజనం

సహకార వ్యవసాయం జయప్రదం కాదని శ్రీ ఎన్. జి. రంగయ్య ప్రభృతులు చెప్పారు. ఈ అభిప్రాయాన్ని వ్యవసాయమంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి పోరాపోరాణంగా ఖండించారు. మెదకు జిల్లాలో ఒక గ్రామంలో సహకార సేద్యానికి 206 ఎకరాల పొలంబోతును రవిమ్యాటోర్ల దఖలు చేసిందనీ, మాకేటెంటులు ఏవయండాలో తగాదావచ్చి, కొందరు సంఘంలో చేరడానికి నిరాకరించి వందువల్లను, మరికొందరు గ్రామంవదలి వెళ్లినందునను, అసలు సంఘమే కార్యరూపం ధరించకుండా, పారంభోత్సగానే వుండిపోయిందని ఉపముఖ్యమంత్రి చెప్పారు.

మంత్రుల టెలిఫోన్లకు రు. 20 వేలు

మన మంత్రుల టెలిఫోన్లకే రు. 20 వేలు అవుతున్నాయని విమర్శిస్తూ, "మనం యింత తింటున్నాం. ఇక్కడకువచ్చి కూర్చున్నాము. కాని వీరప్రజాసేకం గదేమిటి? వారిసంగతి చూడకపోతే ప్రభుత్వం క్షీణించుగుంది. మళ్లీ ఎన్నికలనాటికైనా ఈ పని తప్పకుండా చేయాలని" స్వతంత్ర సభ్యుడు శ్రీ ఐసమానయ్య విజ్ఞప్తిచేశారు.

రాష్ట్రస్థాయిలో లాకమిషన్

సెంట్రల్ లాకమిషన్ సిఫార్సు ననుసరించి రాష్ట్రస్థాయిలో లాకమిషన్ను ఏర్పాటుచేయాలని శ్రీ గోపాలరావుఎక్బోటే కోరారు.

మళ్ళీ విరామతీర్మానం

విపరీతంగా పెరిగిపోతున్న ఆహారధరల ఫలితంగా ఏర్పడ్డ పరిస్థితిని చర్చించాలని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు శాసనసభలో మరొక వాయిదా తీర్మానం ప్రవేశపెట్టారు. దీనికి వ్యవసాయమంత్రి శ్రీ సూకల రామచంద్రారెడ్డి సమాధానం యిస్తూ, మిల్లుయజమానుల వద్దగల బియ్యం నిల్వల్లో నూటికి 40 వంతులు ఎప్పుడు కలవకుండే అప్పుడు వశపర్చుకునే అధికారం ప్రభుత్వం చేతబట్టుకొని వుందని వెల్లడించారు. ఆహారధాన్యాల ధరల పెరుగుదలకు కారకులుగా భూస్వాములను, వర్తకులను చూపారు.

కాంగ్రెసులో చెన్నారెడ్డి ప్రభృతుల ప్రవేశం

గత 29 తేదీ రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభ పార్టీ సర్వసభ్య సమావేశం జరిగింది. శాసనసభలో యింతవరకు స్వతంత్రపార్టీ సభ్యులుగావున్న శ్రీయుతులు చెన్నారెడ్డి, ఓబులరెడ్డి మరొక 7 మంది శాసనసభ్యులను, ఒక యం. యల్. సి. ని కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకుంటూ ఏకగ్రీవంగా తీర్మానించారు. వీరి చేరికతో కాంగ్రెస్ పార్టీ బలం పెరిగింది. స్వతంత్రపార్టీ బలం 28 నుండి 19 కు తరిగింది.

డిప్యూటీస్పీకరు ఖాళీ

శ్రీ కొండా లక్ష్మణ్ మంత్రిగా తీసుకోవడంవల్ల ఖాళీ అయిన శాసనసభ డిప్యూటీస్పీకర్ పదవికి కాంగ్రెస్ అభ్యర్థిని నామినేట్ చేసే అధికారాన్ని పార్టీ నాయకుడైన శ్రీ సంజీవయ్యకు, లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ యిచ్చింది.

—

ఆయిల్‌యింజన్ అమ్మకం

రస్టన్ హార్న్స్‌బి 6-M న్యూ స్టైల్ 24-26 H. P. అమ్మకమునకు సిద్ధముగా, పనిచేయు కండిషనులో వున్నది. కావలసినవారు యీ క్రిందివారికి వ్రాసేది.

—శికాకొల్లు సుబ్బారావు,
P. N. రైస్ & ఆయిల్ మిల్,
కనిగిరి నాయకోలను.

ధాన్యం అమ్మకమునకు టెండర్లు కోరబడినవి

* * * *

కోవూరు తా॥ పార్లపల్లి గ్రామంలో జేం చేసియుండు శ్రీ కైలాసనాథస్వామి - అలగనాథస్వామివార్ల దేవస్థానముల తాలూకు సుమారు 20 పుట్లు మొలగొలకుల ధాన్యము కొనుగోలుకు 16-3-60 తేది సా॥ 4 గం॥ వరకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు డిపాజిటు రూ. 1000/- లు. మిగత వివరాలు దేవస్థానము ఆఫీసులో తెలుసుకోవచ్చును.

- వై. వి. రమణారెడ్డి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

రాజోలు డి॥ మం॥ కోర్టులో

Amalapur Sub Court O. S. 23 of 47.

D. M. C. Razole. E. P. 340 of 59.

సాగి సత్యనారాయణరాజు - చింతలపల్లి } —వాది.

యరిమిల్లి వెంకట సూర్యనారాయణమూర్తి వగైరాలు - పాశర్లపూడి —ప్రతివాదులు.

యీ నెంబరు డిక్రీలోని నిమిత్తము యీ నెంబరు 2.వ ప్రతివాదితాలూకు యీ దిగువ షెడ్యూలు దాఖలాస్తి 21-3-60 తేదిన పై కోర్టువారిచేత వేలము వేయబడును. వివరములు కావలసినవారు వాది వకీలుగారి ఆఫీసులో తెలుసుకోవలెను.

— ఆస్తివివరం —

తూర్పు గోదావరిజిల్లా, రాజోలు తా॥ పాశర్లపూడిగ్రామం తా॥ యీ నెంబరు 2.వ ప్రతివాది యరిమిల్లి కంఠిరాజుగారి తా॥ వేలము కావలసిన ఆస్తివివరము:.

(1) యీ గ్రామం మెరక రివిజను సర్వే నెం. 155/1-A కు, పూరా యె 1-76 ట్లు.

(2) యీ గ్రామం మెరక రివిజను సర్వే నెం. 155/1-B కు, పూరా యె 0-33 ట్లు.

—కల్లు:. యె 2-09 ట్లు.

(3) గ్రామకంఠం పెంకుటియిల్లు-స్థలమునకు హద్దులు:. [తూ] వెలంవారిభూమి [ద] ప్రతివాద్లు తా॥ యీ గ్రామం మెరక [ప] గరి పెళ్లవారిభూమి [ఉ] రాజవీధి. యీ హద్దుల మధ్య రమారమి యె 0-20 ట్లు స్థలమున్నూ, ఇందులోని పెంకుటియిల్లు, తల్పులు, ద్వారబంధనములు, పైకప్పు వగైరా, నానా ఫల వృక్షములు సహా యాలము కావలెను.

—వి. వి. యస్. కామేశ్వరరావు,
అడ్వకేటు - రాజోలు.

నెర్విటాల్

నరములబలహీనతకు-రక్తపుపోటుకు

బంగారము, మంచిముత్యములు మొదలగు విలువగల ద్రవ్యసంపుటిచే తయారుచేయబడినది. యిట్టి నరముల బలహీనతనైనను హరించి చక్కని దేహదార్ఢ్యము నొసగును. నిద్రలేక, నిస్సత్తువ, మలబద్ధకము, కాళ్లు తీత, తలతిరుగుట, పాలుమాలిక, కాళ్ళు చేతులు మంటలు, తిమ్మిరులు, చెవిలో ధ్వని, పరిగాని రక్తపుగుండుట, గుండెదడ, ధాతునష్టము మొదలగువాని నన్నిటిని నిర్మూలించి, మంచికాంతిని, మనోల్లాసమును కలిగించుటలో యింతకు మించిన ఔషధము మరొకటి లేదు.

8 ఔ॥ సీసా 5-75 న. పై.

ఇండియన్ మెడిసిన్ హౌస్
విజయవాడ.

బ్రాంచి: రాజవీధి —నెల్లూరు

సూళూరుపేట బ్రాంచి: నాగపల్లి మెడికల్ స్టోర్సు.

చంద్రభవన్
నెల్లూరు

30 సంవత్సరములుగా నెల్లూరులో
అందరి మన్నన పొందుతూ యున్న
నిలకడగల
కాఫీహోటల్

విటా - అశోక
స్త్రీలపాలిటి వరప్రసాదిని
శ్వేతరక్త ప్రదరము - బురుసాలు - బుగ్గబద్దము - నడుమునొప్పి - నిద్ర లేకుండుట - బలహీనము - మున్నగు గర్భాశయ వ్యాధుల పోగొట్టి టానిక్కుగా పనిచేయును.
6 ఔన్సుల సీసా రూ. 2-50
12 " " 4-50
సి. ఆర్. గోపాల్,
ట్రంకురోడ్డు—నెల్లూరు

పసిరికలు -
- కామెర్లు
భయపడపనిలేదు
★
డాక్టరు సి. రామయ్యంగారు,
రంగనాయకులపేట — నెల్లూరు.

పిఠాపురం శర్మగారి
తేలుమందు (రిజిష్టర్డు)
15 నిమిషములలో గుణము -
24 బిళ్లల సీసా రూ. 1-50. ఖర్చులు వేరు.
తేలుమందుడిపో - తణుకు
పశ్చిమ గోదావరి జిల్లా.

సంతృప్తిని సౌందర్యాన్నీ
రెంటినీ ఇవ్వగలరు

సుందరాల
వెంకట సుబ్బారెడ్డి అండ్ సన్సు
నగల వర్తకులు
చిన్నబజారు—నెల్లూరు

చిత్ర జగత్

ఒక అభిప్రాయం:

బి. యన్. 'రాజమకుటం'

రాజ్యకాంక్షతో రగిలే రాక్షస హృదయాల రక్తపాతంలోనే రాజ్యం శిథిలమౌతుంటాయి. కరడుగట్టిన కల్మషపు గుండెలు కదిలించిన కుత్సిత ప్రళయ భీభత్సంగా మారుతుంది. కరకు కసాయితనం ఎన్ని గొంతులైనా కోస్తుంది. స్వార్థబుద్ధితో శత్రువులను పెంచి సర్వస్వం భక్షించాలనే దుష్టులకు రక్షణ దొరకదు. దొరికినా అది తాత్కాలికం. ధర్మాన్ని అధర్మంతో ధ్వంసం చెయ్యాలనుకోవటం, సత్యాన్ని అసత్యంతో పాతిపెట్టాలనుకోవటం, ఘోరం హింసలకు ప్రతిరూపం; నిరంకుశత్వానికి నిదర్శనం.

హింసాకాండను రూపుమాపాలని, నిరంకుశత్వాన్ని నిర్మూలించాలని విప్లవం లేపే స్వేచ్ఛా పోరులంటారు.

"శక్తి"ని కుశాగ్రబుద్ధిగా జయించగలిగిన "యుక్తి" వుంటుంది. ఆవేశంతో పొంగి

శ్రీ గ్రిద్దలూరు గోపాలరావు

పోతూ యీ రహస్యం తెలియని యువకులూ వుంటారు. వీరిని ఔదార్యం, చేరదీసి "యుక్తి" మార్గానికి త్రిప్పే అసమాన శక్తివంతులైన పెద్దలూ వుంటారు. కార్యసాధనకై పీల్చిచ్చే పలపోలు కార్యావలంబులకు, కట్టని కంచుకోటలు. ఆ కోటల్లో ధర్మవిజయానికి చక్కని బాటలుంటాయి. ఆ బాటల్లో జరిపిన పోటీల్లో ధర్మం గెలుస్తుంది. సత్యం నిలుస్తుంది, పీడిత ప్రజ స్వేచ్ఛా, స్వాతంత్ర్యలనుభవిస్తారు.

యిదీ శ్రీ బి. యన్. రెడ్డిగారు నిర్మించిన వాహినీవారి రాజమకుటం (రాజకిరీటం) లోని సారాంశం.

యింతవరకు బాగానేవుంది. కాని పోతన చెప్పిన కవిత్వం ప్రియురాలి అధరామృతాలనే ఆలాపించిందన్నట్టు, ప్రసిద్ధ కళాఖండాలనే సృష్టించిన రెడ్డిగారు, తన దారిని వదలి కేరోకు మార్గాన్నిబట్టి జానపద చిత్రాన్ని నిర్మించడం ఏమీ బాగులేదు.

యీ చిత్రం రెడ్డిగారికి "ఎక్స్పెరిమెంట్"—ని కొందరంటున్నారు. అయినా కాకపోయినా, యీ చిత్రం అభిరుచి గల ప్రేక్షకుడికి మంచి "ఎక్స్పెరిమెంట్".

చిత్రం జానపదమైనా అక్కడక్కడా సున్నితంగా, మేధావంతంగావున్న చక్కని సన్నివేశాలున్నాయి. ఉదాహరణకు, యువరాజుకు విషమిచ్చి చంపాలనుకున్న సన్నివేశం. యిక్కడ నుంచి ప్రారంభం, హాస్యమూ ఒక్కసారే కల్పించబడ్డాయి.

తర్వాత "వల్లభాచారి"—అంటే రాజుగారిలో అందరికీ భయం. పిల్చినాడుగా నటిస్తున్న యువరాణి ఏడుస్తూ "వల్లభాచారి" తినను బాధించడం, పుట్టుకొడి పిల్లిగా మారి ... మానివేయ్యాడని చెప్తారు. యిది అబద్ధం. మంత్రి వల్లభాచారంటే భయం. యీ మాటతో మరింత భయపడుతూవుంటారు. యింతలో ఒక పిల్లి "మ్యావ్" అని అరుస్తూ కనపడటం చూపుతారు దర్శకుడు. యీ పిల్లినిచూచి అంతా వణికిపోతారు. యీ సన్నివేశం ఎంత సున్నితంగా వుందో చూడండి! ప్రేక్షకులు కడుపుబ్బ నవ్వారు. యిదేమాదిరి, ఎత్తుకుపై ఎత్తుతో కూడుకున్న యుక్తివంతమైన సన్నివేశం మరొకటి. "వల్లభాచారి"ని పట్టిస్తానని ప్రజావిరోధియైన ప్రచండుడి వైపుచేరిన కూరసేనుని, యుక్తివంతంగా, ప్రజలంతా కలసి, కూరసేనుడే "వల్లభాచారి"ని—ప్రచండునికి మంచి ప్రాయశ్చిత్తము చేస్తారు. ఇది కూడా 'శభాష్' అనదగ్గ సన్నివేశం. ఇలాంటి చక్కని, చిక్కని సన్నివేశాల్లో రెడ్డిగారు ఇంకా చిత్రంలో అక్కడక్కడా కనిపిస్తారు.

కాని—యిదివరకెన్నో జానపద చిత్రాలలో చూచిన చాలా సన్నివేశాలు కూడా యిందులో వున్నాయి. ఒక యువతి నాట్యంచేస్తూ చెరసాల కాపలావానిని మైమరపించి తాళాలు తీసుకొని, చెరసాలలో వారిని విడిపించటం లాంటివి. పద్మసారథి చేత హాస్యంకోసం నోరంతా తెరిపించి, ఏడిపించడం వికారంగా వున్నది. ప్రచండుడు 'వల్లభాచారి' చేత దెబ్బలుతినివచ్చినప్పుడు, రాళ్లు కాచి కాపడంపెట్టించడం. దీంతో ప్రచండుడి పాత్ర హుందా నవ్వులపాలైంది. యిలాంటి సన్నివేశాలు ఏ చిత్రంలోవున్నా అవి హాస్యానికి చాలని, రూపానికి సరిపోలని దూదిపింజలు మాత్రమే.

రాజకీయ కుట్రలు, మోసాలు, మారువేషాలతో కూడుకున్న యీ చిత్రంలో గుమ్మడి, యన్. టి. రామారావు, రాజసులోచన, కన్నాంబ, రాజసులోచన లాంటి పెద్దపెద్ద నటులు పాల్గొన్నారు. నటులు పాత్రలనర్థం చేసుకొని నటించడం విద్యుక్తధర్మం. కాని, యిటీవలవచ్చే మన తెలుగు— సాంఘికమైతేనేమి, పౌరాణికమైతేనేమి, జానపదమైతేనేమి, చిత్రాలలో కనిపించే పాత్రలలో అర్థం చేసుకునేందుకు గొప్పగా ఏమీ వ్యక్తిత్వం వుండటంలేదు. ఏదైనావుంటే పట్టిగా దాన్ని అర్థంచేసుకునే నటులు చాలా అరుదు. రాజమకుటంలో, అందరూ అర్థంచేసుకొని నటించగలిగిన పెద్ద నటులున్నా, అలాంటి పాత్రలు వారికిలేవు. చిత్రానికంతా ప్రచండుడు, రాజమాత పాత్రకే వ్యక్తిత్వంవుంది, లోతుకు దిగి అర్థంచేసుకొని నటించదగినవి. వీటి రెంటినీ గుమ్మడి, కన్నాంబలు గొప్పగా నటించారు. రాజమాత పాత్రకంటే ప్రచండుని పాత్ర నటునికి పెద్ద పరీక్ష వంటిది. గతాన్ని గూర్చి కలలోళ్లిగా చింతిస్తోనూ; వర్తమానంలో రాజమకుటం హరించటంకోసం కుట్రలుపన్నుతూ; భవిష్యత్తుకు గట్టి పునాదులు వెయ్యాలనే పాత్ర యిది. గతం, ప్రస్తుతం, భవిష్యత్తు, యీ మూటలో మూడు వివిధ రకాలైన రూపాలతో కూడుకున్న యీ పాత్రను గుమ్మడి గొప్పగా నటించాడు. యిదివరకు తాను నటించిన పాత్రలన్నిటికంటె, యీ పాత్ర అతనికి ఘనవిజయాన్ని సాధించిపెట్టింది. యితని నటన చిత్రానికంతా వన్నె తెచ్చింది.

చిత్రంలో ముఖ్యపాత్రలు (హీరో, హీరోయిన్లు, అంత బలమైనవికావు. యన్. టి. రామారావు, రాజసులోచన వీటిని సావకాశంగానే నటించారు. కేవలం గొంతు పెద్దచేసి మాట్లాడినప్పుడు ముఖంలో సాత్వికమైన భావాల అభినయం ఏమాత్రం స్వాభావికంగా కనపించదు. గొంతు పెద్దది చేసి కేకలువేస్తూ సంభాషణలు చెప్పడం, దీనమూలంగా నటన మరుగుపడటం రామారావు "ట్రేడుమార్కు" అయింది. యీ పక్కలో రామారావుగూడా యీ చిత్రంలో కొంతవరకు తగ్గారు. యిది "మార్పు" రాగా మెచ్చుకుంటారనే భావిస్తున్నా.

రాజసులోచనకు పెద్దపాత్ర లేదు. వున్నంతలో ఫరవాలేదనిపించారు. రాజసులోచన నాట్యం చూడచక్కగావుంది. నాట్యాలు కావ్యంగా వున్నాయి.

కళాదర్శకుడు శ్రీ శేఖర్, ఛాయాగ్రహణ దర్శకుడు శ్రీ కొండారెడ్డి చిత్రాన్ని "ఆర్టిస్టిక్" గా తయారుచేశారు. సంగీతం కమ్మగావుంది. "ఎక్కడున్నాడో అందగాడు" — "ఏటిఅవతల మావూరు" అనే రెండుపాటలు విశేషప్రచారం పొందగలవు.

యీ చిత్రాన్ని రెడ్డిగారు, జానపదంలో వుండవలసిన హంగులన్నీ కూర్చి నిర్మించారు. యింక చిత్రవిజయం చెప్పాలంటే, ఉత్తమ తరగతి ప్రేక్షకుడు పెందలకడనే చప్పరించే వాడు; మధ్యతరగతి మధ్యస్థంగానే వుండే వాడు; అధమతరగతి ప్రేక్షకుడు ఆహ్లాదంతో నిండిపోతూ చిత్రాన్ని మళ్ళీ చూడాలంటున్నాడు.

—

'శార్వరి' ఉగాది కానుక
'బహుజన'
మాసపత్రిక
(శ్రమజీవుల శంఖారావం)
తెలుగులో — ఇంగ్లీషులో
విడివిడిగా వెలువడుతుంది.
1960 మార్చి 28 న ప్రథమప్రచురణ
తరతరాలుగా ఉపేక్షింపబడి-అణగారిపోయిన గిరిజన, హరిజన-తదితర వెనుకబడిన తరగతులు — హరిజన క్రైస్తవ - మహమ్మదీయ మున్నగు మైనారిటీప్రజల సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక, విద్యాభ్యున్నతికి, గాంధీజీ కలలుగన్న 'రామరాజ్య' సమాజస్థాపనకు కృషి చేయుపత్రిక. సైజు ¼ డెమ్మీ; పేజీలు 32; విడి ప్రతి 25 న. పై. సం||రం చందా రూ. 3/- లు. ప్రతికలు అమ్ముటకు, అడ్వర్టయిజ్మెంట్లు బుక్ చేయుటకు యేజంట్లు కావలెను. కమిషన్ ¼ వంతు; ప్రతి ఒక్క కాపీకి 37 న. పై. చొ|| డిపాజిట్టు కట్టవలెను. వివరాలకు:-
మేనేజరు - "బహుజన"
సేవాసదన్, చింతల్ బస్తీ, ఖైరతాబాద్,
హైదరాబాద్-4.

పండిత
డి. గోపాలాచార్యులువారి
అరుణ
స్త్రీల టానిక్
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్
మద్రాసు

జనవాణి

కావలి — కనుపూరు కాలువలు

కనుపూరు కాలువ వచ్చిందని ఒకరు, రానే రాదని మరియొకరు ఇటీవల బహిరంగ ప్రకటనలను చేసుకొంటుంటే అయోమయ స్థితికి వచ్చింది నెల్లూరు జిల్లాలోని ప్రజానీకము. ఇదే విధంగా కావలి కాలువ రాదని ఒకరు, తెప్పించితీరుతానని మరియొకరు చెప్పసాగారు. దీనికై వారికి ఉత్తరవులైన దాఖలాలు చూపకుండా ఇటువంటి ప్రకటనలను వీరు చేసియుంటే ఎంతో బాగుండేది.

కనుపూరు కాలువ త్రవ్వకము 1927 డిప్యూటీ కలెక్టరు గల్బ్రెత్ సిఫారసు చేసిన నాటినుండి జరుగుచున్నది. కావలి కాలువ సంగతి 1946లో పెన్నా—కృష్ణ ప్రాజెక్టు పరిశోధన కాలాన్నుండి అనుకొంటున్నాము. ఈ రెండు పథకములు కావలెనంటే, కృష్ణనీళ్లు పెన్నకు వచ్చే పథకం అవసరము. ఈ పథకం చూప్రకారంలో లేదని, నాగార్జున దక్షిణ కాలువ నీరు కొల్లగు గుంటూరు జిల్లాలో ఆగిపోతుందని కేంద్ర ప్రభుత్వం వైఖరివల్ల తేలిపోతున్నది. సోమశిలాపురంనుండి కనుపూరు వరకు మన వారుండినప్పటికీ, ఉన్నప్పటికి. నెల్లూరుజిల్లాలో వర్షాలు సకాలంలో కురియక పైనూరు, కడప కొండల్లోపడ్డ వర్షంతో పెన్నకు వారిలెప్పి వెల్లువ వచ్చినపుడు కనుపూరు కాలువ, చెరువులను తడపడానికి చాల పనికిరాగలదు — ఇప్పటి పరిస్థితుల్లోకూడ. కావలి కాలువకు ఈ పథకం ఉండదనుకుంటాను. సంగంవద్ద ఆనకట్ట ఎత్తు లేకపోతే, ఈ విధంగా పనికివచ్చే కనుపూరు కాలువ ఉపయోగము ఏడెనిమిది సంవత్సరాల కొకసారి లేటస్థపడగలదు. జూలైమొదలు సెప్టెంబరు ఆఖరువరకు మనకు వర్షాలు కురియవు. అప్పుడు పారే తిక్కనీరును కనుపూరు కాలువకు, పరిపర హక్కులుగల నెల్లూరు డెల్టా, కలిగిరి రిజర్వాయరు రైతులు చట్టరీత్యా పారనీయరు. ఇక అక్టోబరు, నవంబరు, డిసంబరు నెలల వర్షానికి పెన్నా ఆనకట్టమీద పొర్లేనీరు పై చెరువుల కలుజాలపైనకూడ సముద్రానికి పొర్లిపారగలదు. ఇక జనవరి నుండి మనకు చినుకుపడదు.

త్వరపడి మనము కాలువలను చేతిలో దబ్బున్నదని గ్రవ్వుకోవచ్చు—కాని మనకోరిక నీళ్లు పారవలెననికదా! అంతవరకు మనవారి వాదప్రతివాదనలు అభ్యాగతుల పొట్లాటే కాగలదు.

నెల్లూరు —వెన్నెలకంటి రాఘవయ్య.

—

'దానకళాప్రపూర్ణ'

(5-వ పేజీ తరువాయి)

సాయంకాలం కళాశాల వార్షికోత్సవం శ్రీ రామరెడ్డి గారి అధ్యక్షతకే జరిగింది. కవి, పండితి, పురప్రముఖులతో కూడిన ఆ సభలో కళాశాల పాలకవర్గంవారు శ్రీ రామరెడ్డి గారికి "దానకళాప్రపూర్ణ" (Doctor of Philanthropy) అను బిరుదమునొసంగుచు, రజత పేటికలో సన్మానపత్రమును, నవరత్నమాలను వుంచి సత్కరించారు. రామరెడ్డిగారు తనను సత్కరించినందుకు కళాశాలవారికి కృతజ్ఞత తెల్పుతూ విద్యావిధానము — విద్యార్థులనుగూర్చి చక్కగ ... ప్రసంగించిరి.

ప్రిన్సిపాల్ శ్రీ గుర్రం సుబ్బరామయ్య గారి పర్యవేక్షణలో వ్యక్తియు శేషం వేంకట రామశాస్త్రిగారి 'ప్రతాపరుద్రీయము' ను విద్యార్థులు ప్రదర్శించిరి. —కే. బి.

—

ప్రొద్దుటూరు డి॥ ము॥ కోర్టులో

స్మాలు 696/1954. ఇ. పి. 650/1959.

రావూరి లక్ష్మయ్య —వాది.

మరకాల రామయ్య —ప్రతివాది.

యీ నెంబరులో యీ డిక్రీని అమలు జరుపుతూ యీ కోర్టు ఫైలు స్మాలు 568/54 లోని ఇ. పి. 329/58 లో యీ ప్రతివాది కాలునకు స్థిరాస్థిని కాబడిన వేలంలో యీ నెంబరువాదికి రావలసిన రావలెనని కోరి ఇ. పి. 650/59 దాఖలు చేయబడినది. గనుక ప్రతివాదికి ఏదైనా అక్షేపణలు వున్నయెడల 26-3-1960 తేదిన పై కోర్టువారి యెదుట హాజరై తెలుపుకోవలయును.

—బి. సి. శర్మ - వాది అడ్వకేటు.

నెల్లూరు సబు కోర్టులో

S. C. S. No. 283 of 1959.

Sri Venkateswara Union Chit Fund Ltd. Nellore (Registered) represented by its Managing Director Vissa Peddaiah & another —Plaintiffs.

Medisetty Subrahmanyam (2) గడ్డం నాగభూషణరెడ్డి —Defendents.

ప్రతివాదులకు యిందువల్ల తెలియజేయునది ఏమనగా:. యీ నెంబరున ప్రతివాదులు వాదులకు వ్రాయించి యిచ్చిన ప్రోనోటు తా॥ చెల్లుపోను నిల్వ అసలు వాయిదాలు మొత్తం రూ. 2000/- లు రాబట్టుకొనుటకు పై నెంబరున దావా దాఖలు చేసియున్నారు. సదరు దావానోటీసు నిమిత్తము 18-3-60 తేదికి వాయిదా వేసియున్నారు. వాయిదానాడు పగలు 10 గం॥కు పై కోర్టు వారియెదుట హాజరై మీకుగల ఆక్షేపణలను తెలుపుకోవలయును.

—పి. శేషాచలం - వాద్లు అడ్వకేటు.

విశాఖపట్నం డి॥ ము॥ కోర్టులో

S. O. 323 of 59. E. P. 496 of 59.

దంతులూరి సుభద్రమ్మ గారు —వాది.

కొడుకుల సోమన్నసర్రాజు—ప్రతివాద్లు.

యీ నెంబరు వాదికి రావలసిన డిక్రీబాకీ గాను అనకాపల్లి సబు డి॥ తుమ్మపాల గ్రామం తా॥ 1-వ ప్రతివాదికి హక్కు అనుభవములు గల నెం 82 రు పట్టా దాఖలా జిరాయితీ మెట్ట సర్వే నెం. 470/2 నలో యు 0-25 సెంట్లు పరిమితిగల భూమి పైన చెప్పిన కోర్టు వారియెదుట 4-4-1960 తేదిన యేలము వేయబడును. గనుక ఆరోజు పైకోర్టుకుహాజరై యీ ము లో పాడుకొనవచ్చును. కిమ్మతు రూ. 500/- లు.

- జి. చంద్రశేఖరరాజు.

వాది అడ్వకేటు.

ద్వితీయ దశ



అన్ని రాష్ట్రాలలో, కేంద్ర పాలిత ప్రాంతాలలో ఉన్న కొన్ని ప్రత్యేక ప్రాంతాలలోను, రెగ్యులేటెడ్ మార్కెట్లలోను మెట్రిక్ తూకాలు 1958 అక్టోబరు 1వ తేదీ నుండి ప్రవేశపెట్టబడ్డాయి. పూర్తిగా అమలుపరచడానికిగాను అప్పట్లో రెండేళ్ల వ్యవధి నిర్ణయింపబడింది.

ఈ రెండేళ్ల వ్యవధి 1960 సెప్టెంబరు 30వ తేదీతో ముగుస్తుంది. ఆ తర్వాత పై చెప్పిన ప్రాంతాలలో మెట్రిక్ తూకాల వినియోగం నిర్బంధమవుతుంది.

ద్వితీయ దశ ప్రారంభించడానికి అప్పుడే ఏర్పాట్లు జరుగుతున్నాయి. దేశంలోని మిగతా ప్రాంతాలకు కూడా ఈ పద్ధతి విస్తరింపబడుతుంది. కేరళ రాష్ట్రమంతటా మెట్రిక్ పద్ధతి తూకాలు ప్రవేశపెట్టబడ్డాయి. ఇతర రాష్ట్రాలుకూడా త్వరలోనే ఈ పద్ధతిని అవలంబిస్తాయి.

మార్పు మన మంచికే | మెట్రిక్ పద్ధతి

అంతటా ఒకేపద్ధతి - ఎంతో సులభమైనది

భారత ప్రభుత్వం వారిచే జారీ చేయబడినది

హైదరాబాదు లేఖ

(వెనుకటి పేజీ తరువాయి)

పులేని వ్యక్తి. సభలో ప్రసంగాల ధోరణి వక్రమార్గం పట్టినా, మంత్రులు ప్రభుత్వ విధానాలు స్పష్టంగా వివరించలేకపోయినా ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని అవసరమైన వివరణలు ఇవ్వడమో, ప్రతిపక్షీయులు సభా నిర్వహణ విషయాల్లో చేసే అభ్యంతరాలను సందర్భంలో సభాపతికి సభానాయకుడుగా సలహాలిస్తూ ఉండడం పరిపాటి. అలాంటిది సంజీవయ్యగారిలో ఆ ధోరణి అంతగా కనపడదు. సంఘసంక్షేమ మంత్రి శ్రీమతి మాసూమా బేగం హరిజన హాస్టళ్ళగురించిన ప్రశ్నల సందర్భంలో తట్టుకోలేక తికమకపడుతూ, ఎంతో సేపటికి కాని ముఖ్యమంత్రి కలిగి ప్రభుత్వ విధానాన్ని స్పష్టపరచలేదు.

మంత్రులు సభ్యుల ప్రశ్నలకు ఇస్తున్న సమాధానాలపైనంకూడా ప్రతిపక్షాలవారు ఈసారి అప్పుడే రెండుసార్లు అభ్యంతరం చూపి సభాపతిని తమ హక్కులను సంరక్షించమని కోరవలసివచ్చింది. ప్రశ్నలకు సమాధానాలు 21 రోజులలోపల రావాలనీ, సమాధానం రాకపోయినా ప్రశ్నను సభలో పెట్టనిస్తానని మంత్రులు జవాబులు చెప్పవలసి ఉంటుందని సభాపతి కఠినంగా చెప్పారు. గత రెండేళ్ళనుంచి సభ్యులు ఈ సమాధానాల ఆలస్యంగురించి ఫిర్యాదు చేస్తూనే ఉన్నారు. సభాపతి మంత్రులను హెచ్చరిస్తూనే ఉన్నారు. కాని మంత్రులు ఉద్యోగులపై తగిన ఒత్తిడి తేలేకపోయినారు. అలాగే ఆలస్యంగా అందే సమాధానాలుకూడా సమగ్రంగా ఉండడంలేదు. సభ్యులు వేసే అనుబంధ ప్రశ్నలకు సమాధానం ఇచ్చేటందుకు తగిన సమాచారం కూడా మంత్రులవద్ద వుండక వారు ప్రతిసాధారణ ప్రశ్నకు "నోటీసు" కావాలని కోరుతున్నారు. ఈ ధోరణి మానాలనికూడా సభాపతి మంత్రులను మందలించారు.

శాసనసభలో సాధారణంగా ప్రశ్నల సమయం అందరూ విరగబాటుగా వుంటుంది. అప్పుడు సభ్యులుకూడా కాస్త హెచ్చు సంఖ్యలోనే సభలో వుంటారు. ప్రభుత్వ కార్యక్రమాలు సక్రమంగా ప్రభుత్వం, శాసనసభ ఆమోదించిన విధంగా జరుగుతున్నాయో లేదో, ప్రజలకు సంబంధించిన సమస్యలను ఉద్యోగులు సంతృప్తికరంగా పరిష్కరిస్తున్నారో లేదో, ఏ గ్రామంలోనైనా ఎవరికైనా అన్యాయం జరుగుతున్నదేమో దానిని ప్రభుత్వం గమనించిందో లేదో తెలుసుకోవడానికై సభ్యులు ప్రశ్నలు వేస్తూ వుంటారు. వాటికి సకాలానికి సమగ్రమైన సమాధానం రాకపోతే ప్రశ్నలు వేయడంలోకల ఉద్దేశ్యమే దెబ్బతింటుంది.

(29.2.60)

వార్తలు వ్యాఖ్యలు

(2-వ పేజీ తరువాయి)

ప్రజాసోషలిస్టుపార్టీ జనసంఘం కూడ తమ ప్రయత్నాలు కట్టిపెట్టి శ్రీ నెహ్రూతో సహకరించడం అవసరం. లేనిచో వారు ప్రజాభిప్రాయానికి దూరమయ్యే ప్రమాదం కూడా లేకపోలేదు.

బొంబయి విభజన

బొంబయిరాష్ట్ర విభజన కార్యక్రమంలో, ఆర్థిక విషయాలు, ఇతర చిక్కులపై, మహారాష్ట్ర గుజరాత్ నాయకులలో ఇటీవల పొడచూపిన అభిప్రాయ భేదాలు సమసిపోయి, రాజీపడడం సంతోషించదగిన విషయం. క్రొత్తగా ఏర్పడబోయే గుజరాత్ ఆర్థికంగా లోటురాష్ట్రంగా వుంటుంది కాబట్టి, బొంబయి నగరాన్ని మహారాష్ట్రులకే వదిలే షరతుతో, గుజరాత్‌కు మహారాష్ట్రులు సహాయపడతామని మాట యిచ్చారు. గుజరాత్‌కు సంబంధించిన ఎగుమతి దిగుమతి వ్యాపారాన్ని కేంద్లా రేవుకు తరలించే విషయంలో అభిప్రాయభేదం కలిగి, కేంద్రహోంశాఖామంత్రి శ్రీ పంత్ సలహాతో ఉభయులూ రాజీపడ్డారు. గుజరాత్‌కు ఏటా రు. 6 కోట్ల 14 లక్షలు రివెన్యూ ఆదాయం లోటువస్తుంది. ఈ మొత్తాన్ని పదేండ్లపాటు గుజరాత్‌కు యివ్వడానికి మహారాష్ట్రులు అంగీకరించడం గొప్పవిషయం. గుజరాత్ రాజధాని నిర్మాణానికికూడ, రు. 10 కోట్లు యిచ్చుటకు మహారాష్ట్రులు ముందుకువచ్చారు. గుజరాత్‌కు ఏర్పడే అప్పులు చెల్లించడానికి, ఆదాయం వచ్చేలో మహారాష్ట్రకు రావలసిన రు. 12 కోట్లుగూడ గుజరాత్‌కు యివ్వ అంగీకరించిన మహారాష్ట్రుల ఔదార్యం ఎంతైనా ప్రశంసించదగ్గ విషయం. మే నెల మొదటితారీఖుకు బొంబయి విభజన కార్యక్రమం పూర్తయి, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలు అవతరించనున్నవి. దీనికి మహారాష్ట్ర మైసూరుల సరిహద్దులకే గాడా కొంత ప్రతిబంధకంగావుంది. ఇటీవల బెల్గాం అల్లరుల కారణంగా శాంతిభద్రతలు భంగం వహించి, పోలీసు కాల్పులు జరిపించవలసి వచ్చింది. ఈ విషయాన్ని కేంద్రానికి బొంబయిప్రభుత్వం ఫిర్యాదుచేసింది. త్వరలో బొంబయి, మైసూరు ముఖ్య మంత్రులు సమాలోచనం చేయబోతున్నారు. శ్రీ గోవిందవల్లభ్ పంత్ కృషిచేస్తే యీ సరిహద్దు సమస్యకూడ పరిష్కారం కాకపోదు. బొంబయి విభజన సందర్భంలోనే యీ సరిహద్దు సమస్యకూడ పరిష్కారం కావడం మంచిది. పటాస్కర్ సూత్రం, యీ విషయంలోగూడ పనికివస్తుంది.

ఇల్లు అమ్మబడును

నెల్లూరు వెంకటాద్రియాపురములో వుండు నా తాలూకు 15/115 నెంబరు గల మిద్దెయిల్లు అమ్మబడును. రెండు సంసారములకు అనువుగా వున్నవి. మంచినీరు - మంచిగాలి - మంచి వసతి గల గృహము.

—తూపిలి అబ్బారెడ్డి,
పేడూరుపోస్టు - (నెల్లూరు తా॥)

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

O. S. No. 26 of 50. E. P. No 6 of 59.
The premier Bank of India Limited Nellore represented by Liquidators C. Ramakrishna & another—వాదులు.
S. రామసుబ్బమ్మ వగైరాలు —ప్రతివాదులు.

వేలం ప్రకటన:- యీ నెంబరున యీ క్రింద వివరించిన 'బి' షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టువద్ద 21-3-60 తేదిన బహిరంగమైన యాలము జరుగబడును.

— 'బి' షెడ్యూలు —

నెల్లూరుటౌను రామలింగాపురంలో వార్డు నం 16 రు, డోర్ నం 384 రు గల ప్రతివాదులకు హక్కు అనుభవము గల మిద్దెయిల్లు - భాశీస్థళమునకు హద్దులు:- [తూ] కే. అబ్బారెడ్డి యిల్లు - స్థలం [ద] పంట కాల్వ [ప] జి. హనుమంతరావు యిల్లు [ఉ] రాజవీధి. యీ హద్దులలోని 6½ అంకణములు కట్టుబడి గల మిద్దెయిల్లున్నూ, తలుపులు, ద్వారబంధనములు, కిటికీలు, అడుగుస్థళం, పైకప్పుసామానులు, భాశీస్థళం మొత్తం 20 అంకణములున్నూ, యీ యింటిపైనవున్న అడుమానపులకు లోబడి సగ్గారుపాట రూ. 1000/- లు.

—కనుపర్తి శంకరం - వాదులఅడ్వకేటు.



Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170 Thipparajuvari Street, Nellore.